నవతెలంగాణ 1
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శనివారం | 22 జూన్ 2024 | www.navatelangana.com

బాధితులకు బీజేపీ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని పోతారం గ్రామానికి చెందిన బీజేపీ బూత్ అధ్యక్షుడు అనారోగ్యంతో బాధపడుతున్న నాగిరెడ్డిని, ఇటీవల మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన లింగాల పోషవ్వ కుటుంబ సభ్యులను బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు కొలిపాక రాజు శుక్రవారం బీజేపీ శ్రేణులతో కలిసి పరామర్శించి సానుభూతి తెలిపారు. పట్టణ అధ్యక్షుడు సంగ రవి,యువ మోర్చా మండల అధ్యక్షుడు తూముల రమేష్, దళిత మోర్చా అధ్యక్షుడు వేముల శంకర్,మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బండిపెల్లి సునీత,రజక సెల్ వడ్లూరు సాయిలు పాల్గొన్నారు.

మెదక్ ఆర్టీసీ డిపో వద్ద డ్రైవర్ల నిరసన


నవతెలంగాణ-మెదక్ టౌన్



ఆర్టీసీ డ్రైవర్లపై మెదక్ డిపో మేనేజర్ సుధా, సిఐ వేధింపులకు గురి చేస్తున్నారని స్వచ్ఛందంగా విధులు బహిష్కరించి శాంతియుతంగా నిరసన చేపట్టారు. విరామం లేకుండా పని వల్ల అనారోగ్యాలపాలైనా కూడా పని చేయిస్తు న్నారని ఆగ్రహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని వారం ముందు డిపో మేనేజర్‌కు నోటీసు అందజేశామన్నారు. ఇంటిదగ్గర 10 గంటలకు కూడా ఉండలే కపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. హెూటల్లో భోజనం చేసి డిపోలో పడుకుని డ్యూటీలు చేస్తు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్రాంతి లేకుండా డ్యూటీ చేయ డంతో పది మంది డ్రైవర్లు అనా రోగ్యం పాలై హాస్పిటల్లో ఉన్నారన్నారు. గతంలోఒక ట్రిప్ చేసి జేబీఎస్ వెళ్లి వస్తే డ్యూటీ అయిపో తుండేదని, ఇప్పుడు అదనంగా ఒక ట్రిప్పు జేబీఎస్ పెట్టి నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఇంటి దగ్గర డెడ్‌బాడీ ఉంటే కూడా సెలవులు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. డ్రైవర్ ట్రిమ్ డ్యూటీ చేయకపోతే డ్యూటీలు కూడా కేటాయించకపోవడంతో చాలా సార్లు డ్రైవర్ లు వెనక్కి వెళ్లిపోయారన్నారు.

సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాసుల రాజిరెడ్డి మృతి

నవతెలంగాణ-రాయపోల్



ఉమ్మడి దౌల్తాబాద్ రాయపోల్ మండలాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాసుల రాజిరెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఆయనకు కాంగ్రెస్ పార్టీ అంటేనే ఎంతో అభిమానం. పాత తాలూకా గజ్వేల్ మాజీ సమితి అధ్యక్షులు కొడకండ్ల రంగారెడ్డికి అత్యంత సన్నిహితుడు. గత 35 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారు. దొమ్మాట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేలు ఐరేని లింగయ్య, భీమ్ రెడ్డి, రామచంద్ర రెడ్డిలతో పాటు దొమ్మాట ఎమ్మెల్యేగా పోటీ చేసిన కొడుకండ్ల రంగారెడ్డికి సన్నిహితంగా ఉంటూ వారి ఎన్నికల ప్రచారాలలో మద్దతుగా కేసులుకంగా పనిచేశారు. అనంతరం శాసనసభ ఎన్నికలలో దొమ్మాట నియోజకవర్గంలో పోటీ చేసిన ఫారుఖ్ హుస్సేన్ కు మద్దతుగా కూడా ప్రచారం నిర్వహించారు. ఆ తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలవకున్న గత 30 సంవత్సరాల నుంచి నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటూ పార్టీకి సేవ చేసిన ఘనత ఆయనకు దక్కింది. ఆయన ఎన్నోసార్లు రాయపోల్ సర్పంచ్ పోటీ చేసి గెలుపొందాలని ఆశించినప్పటికీ రిజర్వేషన్ల ఫలితంగా ఆయనకు అనుకూలించలేదు. కానీ ఆయన మనుమడు రాజిరెడ్డి తెలంగాణ ఉద్యమంలో ఆలు పెరగని పోరాటం చేసి ఎన్నో కేసులు ఎదుర్కొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చేవరకు ఉద్యమమే ఊపిరిగా కొనసాగాడు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలు రావడంతో తనకు అవకాశం లేకున్నా తన మనుమడు సర్పంచ్ గా గెలిస్తే అదే సంతోషమని భావించాడు. రాయపోల్ సర్పంచ్ రిజర్వేషన్ ఓసీ జనరల్ కావడంతో ఆయన మనవరాలు కాసుల మౌనిక రాజిరెడ్డి సర్పంచిగా పోటీ చేసి రికార్డు స్థాయి మెజార్టీతో గెలుపొందారు. అయినప్పటికీ కాసుల రాజిరెడ్డి గ్రామస్తుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేశారు. కానీ అనారోగ్యంతో ఆయన శుక్రవారం మృతి చెందడంతో రాయపోల్ మండలంతో పాటు పలు పార్టీల నాయకులు ఆయన అంత్యక్రియలు పాల్గొని నివాళులర్పించారు.

అటెన్షన్

జులై 1 నుంచి మళ్లీ బయోమెట్రిక్

ప్రభుత్వ ఉద్యోగుల్లో అ'టెన్షన్' మొదలైంది. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మళ్లీ బయోమెట్రిక్ విధానం అమల్లోకి రానుంది. జులై 1 నుంచి డిపార్ట్‌మెంటల్ హెడ్స్ తప్ప కార్యాలయ సిబ్బంది విధిగా ఉదయం, సాయంత్రం బయోమెట్రిక్ పద్దతిలో హాజరు నమోదు చేయాల్సి ఉంటది. కరోనా తర్వాత మాన్యువల్ అటెండెన్స్ రిజిస్టార్‌లో సంతకాలు చేస్తున్నారు. ఇష్టారాజ్యంగా రావడం, పోవడం జరుగుతుంది. ప్రజలు తమ పనుల మీద కార్యాలయాలకు వస్తే ఏ సెక్షన్ సిబ్బంది, అధికారులు కూడా అందుబాటులో ఉండని పరిస్థితి ఉంది. ఎప్పుడు వస్తారో..? ఎప్పుడు పోతారో..? కూడా తెలుస్తలేదు. 11.30 గంటల తర్వాతనే కార్యాలయం మెట్లెక్కడం, మధ్యాహ్నం 4 గంటలలోపే వెళ్లిపోవడం పరిపాటిగా సాగుతుంది. దీంతో మళ్లీ బయోమెట్రిక్ హాజరు నమోదు విధానాన్ని అమలు చేయడం ద్వారా ఉద్యోగులు సమయపాలన పాటించేలా చేసేందుకు ప్రభుత్వం అప్రమత్తం చేసింది.



- అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సీఎస్ ఆదేశాలు
- కలెక్టరేట్లు, జెడ్పీ, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాట్లు
- ఉద్యోగుల ఐడీ, మేయిల్స్ సేకరణ
- మాన్యువల్ అటెండెన్స్‌తో ఉద్యోగుల ఇష్టారాజ్యం
- బయోమెట్రిక్‌తోనైనా సమయ పాలన పాటించేరా

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

జులై 1 నుంచి బయో మెట్రిక్ పద్దతి..

జులై 1వ తేదీ నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ బయో మెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు చేసే పద్దతి అమల్లోకి రానుంది. కరోనాకు ముందు కూడా బయో మెట్రిక్ విధానం అమల్లో ఉండేది. కరోనా కాలంలో బయో మెట్రిక్‌ను తీసేశారు. కరోనా పోయాక కూడా మాన్యువల్ పద్దతిలోనే హాజరు రిజిస్టార్‌లో సంతకాలు చేస్తున్నారు. ఇక నుంచి ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కార్యాలయానికి ఉదయం 10.30 గంటలకు విధిగా బయోమెట్రిక్‌లో వేలి ముద్రలు నమోదు చేయాలి. సాయంత్రం 5 గంటల తర్వాత కూడా వేలి ముద్రలు నమోదు చేయాలి. కార్యాలయానికి ఆలస్య ంగా రావడం, ముందస్తుగా వెళ్లిపోయే పద్దతికి చెక్ పెట్టేం దుకు బయో మెట్రిక్ ఉపయోగపడనుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఆదేశాలు పంపారు. దీంతో జిల్లా కలెక్టరేట్‌లో ఉండే 36 ప్రభుత్వ శాఖల కు సంబంధించిన ఉద్యోగులు బయో మెట్రిక్ సిద్ధం చేస్తున్నారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు కలెక్టరేట్లలోనూ ఉద్యోగుల ఐడీలు, మేయిల్స్‌ను అనుసందానం చేస్తున్నారు. కలెక్టరేట్‌తో పాటు జిల్లా పరిషత్, మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, విద్య ఇంజనీరింగ్ శాఖలు బయోమెట్రిక్‌కు సిద్దమవుతున్నాయి. కలెక్టరేట్ సముదాయంలో ఉన్న కార్యాలయాలతో పాటు బయట కార్యాలయాలున్న వివిద శాఖలు కూడా బయోమెట్రిక్ పద్దతికి అనుసంధానమవుతున్నాయి.

ఇష్టారాజ్యంగా ఉద్యోగల హాజరు..

జిల్లా కేంద్రంతో పాటు రెవెన్యూ డివిజన్, నియోజకవర్గం, మున్సిపల్, మండల కేంద్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యో గుల హాజరు ఇష్టా రాజ్యంగా సాగు తుంది. ముఖ్యంగా మండలాల్లోని రెవెన్యూ, ఎంపీడీఓ, ఆసు పత్రులు, ఎంఈఓ, ఏఈఓ, ఇంజనీరింగ్ కార్యాలయాల్లోని ఉద్యోగులకు సమయపాలనంటూ లేకుండా పోయింది. డివిజన్ కేంద్రాల్లో ఆర్డీఓ, డీఈ, ఏరియా ఆసుపత్రులు, ఇతర శాఖల కార్యాలయాలు, జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సముదాయం, జెడ్పీ ఇతర కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు సైతం ఇష్టారాజ్యంగా ఎప్పుడు వస్తారో..? ఎప్పుడు పోతారో..? తెల్వని పరిస్థితులున్నాయి. ప్రజలు తమ పనుల నిమిత్తం కార్యాలయాలకు వస్తే సంబంధిత ఉద్యోగులు అందుబాటులోఉండని పరిస్థితి ఉంది. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా తప్ప మిగతా రోజుల్లో ఆయం 11.30 గంటల తర్వాతనే కార్యాలయంలో అడుగు పెడుతున్నారు. జిల్లా కేంద్రాల్లోని జిల్లా కలెక్టరేట్ సముదాయం, జిల్లా పరిషత్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ కార్యాలయాల ఉద్యోగుల పరిస్థితి కూడా అంతే ఉంది. సంబంధిత శాఖ జిల్లా అధికారి కార్యాలయంలోకి వస్తే తప్ప మిగతా సమయంలో ఏ ఉద్యోగి తన సీట్‌లో కనిపించే పరిస్థితి లేదు. వచ్చినా గంట రెండు గంటలు ఉండి వెళ్లిపోవడం పరిపాటిగా మారింది. అన్ని శాఖల్లోని ఎస్టాబ్లిస్‌మెంట్ సెక్షన్ ఇంచార్జీ ఉద్యోగులందరి హాజరు, సమయపాలనను పర్యవేక్షించడంలో నిర్లక్ష్యం కొనసాగుతుంది. ఇంచార్జీలు దలుచుకుంటే ఉద్యోగుల హాజరు పడిపోతుంది. బయో మెట్రిక్ వస్తే ఏ సమయానికి వచ్చాం పోయేది ఉద్యోగి ఐడీ బట్టి సర్వర్‌లో తెల్సిపోతుంది. ఆలస్యంగా రావడం, ముందస్తుగా వెళ్లిపోవడం అనేది బయోమెట్రికల్ పద్దతి వచ్చాకనైనా మారుతుందా చూడాలి.

ఏపీజీవీబీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-మర్కుక్

రైతులు, మహిళ సంఘాల సభ్యులు ఏపీజీవీబీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీ ప్రజ్ఞాపూర్ మేనేజర్ కరిమిల్ల రామకృష్ణ రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో ఎపిజివిబి బ్యాంకు సేవలు,బ్యాంకు రుణాలు,వడ్డీ, ఇన్సూరెన్స్, తదితర అంశాలపై ఫీల్డ్ ఆఫీసర్లతో కలసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపిజివిబి బ్యాంకు లో గోల్డ్ ,క్రాప్,హౌజింగ్ ,గోర్రెలు,గెదెలు,రుణాలు అతి తక్కువ వడ్డీ లకు ఇవ్వనున్నమన్నారు. బ్యాంకులో అకౌంట్ ఉన్న ప్రతి ఖాతా దారుడు ఇన్సురేన్సు చేసుకోవాలన్నారు.ప్రతి సంవత్సరం తప్పనిసరిగా రీనివల్ చేసుకుని, కేంద్రప్రభుత్వం ఇచ్చే 3 శాతం వడ్డీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం 7 శాతం వడ్డీ పడుతుందన్నారు.లేనిచో రుణగ్రహీత లకు 14 శాతం వడ్డీ పడుతుందని,ప్రభుత్వం ఇచ్చే 3 శాతం వడ్డీ కూడ వర్తించదన్నారు. రైతుల అందరికి ప్రభుత్వం రుణమాఫీ ఎప్పుడూ చేస్తే నేరుగా వారి వారి ఖాతాలలో రుణం జమ వుతుందన్నారు. రినివల్ చేస్తే ప్రభుత్వం నుండి వచ్చే రుణమాఫీ వర్తించదు అనే బ్రమల నుండి రైతులు బయట పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి పీల్డ్ ఆఫీసర్స్ రామకృష్ణ, లక్ష్మీ సుజాత,జాషువ,మల్లేశం,గ్రామ మాజీ సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్,మాజీ ఉపసర్పంచ్ స్వామి, మాజీ రైతు బందు సమితి అధ్యక్షులు బాలనర్సయ్య, బ్యాంకుమిత్ర భాగ్యలక్ష్మీ రాజిరెడ్డి తదితరులున్నారు.

పేపర్ లీకేజ్ పై విచారణ జరిపించాలి

నవతెలంగాణ-సిద్దిపేట



నీట్ పేపర్ లీకేజ్ పై విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆముదాల రంజిత్ రెడ్డి, దాసరి ప్రశాంత్‌లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్ టి ఏ ను రద్దు చేయాలని,నీట్ పరీక్షలు మళ్ళీ నిర్వహించాలని, నీటి పరీక్ష పై అవకతవకలకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని పట్టణ కొత్త బస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ పేపర్ లీకేజీల వల్ల అనేకమంది విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షలు రద్దుచేసి మళ్ళీ నిర్వహించాలని కోరారు. దేశవ్యాప్తంగా నీటి పేపర్ లీకేజ్ జరిగిందని, దీనివల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందన్నారు. యుజిసి నెట్ పరీక్షలు ప్రభుత్వం రద్దు చేసిందని, ఆ విధంగానే నీట్ ను కూడా రద్దు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల విద్యార్థులకు అన్యాయం జరిగిందని, పేపర్ లీకేజీ కారకులపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజయ్ కుమార్, జిల్లా నాయకులు అభి, వంశీ, తాడూరు భరత్ కుమార్, హరీష్ , రాహుల్, అజీర్, సన్నీ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

సైక్లింగ్ క్రీడాకారుల యోగ



నవతెలంగాణ-సిద్దిపేట

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కే లో ఇండియా సైక్లింగ్ సెంటర్‌లో క్రీడాకారులు యోగ విన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ నాగేందర్, సైక్లింగ్ కోచ్ సంజీవ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

దేవక్కపల్లిలో యోగ దినోత్సవం

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామంలో బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. యోగ ఆసనాలు ప్రదర్శించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పార్టీ నాయకులు జంగిడి కమలాకర్ రెడ్డి,బీరం చెంద్రారెడ్డి,రావుల రాజిరెడ్డి, కరివేద చంద్రారెడ్డి,కొమ్ము నాగరాజు,జనగాం రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ఉల్లాసం

నవతెలంగాణ-రాయపోల్/దౌల్తాబాద్

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని అన్ని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులకు యోగ ఆసనాలు వేయించారు. రాయపోల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చేత యోగ ఆసనాలు చేయించారు. దౌల్తాబాద్ ఆదర్శ పాఠశాలలో సేవాభారత ఆధ్వర్యంలో యోగ డే నిర్వహించడం జరిగిందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రాజేందర్, రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగడే నిర్వహించడం జరిగిందని బీజేపీ మండల అధ్యక్షులు రాజా గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే యోగాతో సాధ్యమవుతుందన్నారు. మానసిక ప్రశాంతత లభిస్తుందని బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి వ్యాధులు దరిచేరవని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులందరికీ యోగ యొక్క ఆవశ్యకతను వాటి వలన మనకు కలిగే లాభాలను విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. నేడు ఉరుకుల పరుగుల జీవితంలో మనుషులు యంత్రాలు లాగా పని చేస్తున్నారని, తీరిక లేకుండా గడుపుతున్నారు. కాబట్టి మానసిక ప్రశాంతత కోసం యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, సురేష్ సేవా భారతి సభ్యులు ఆంజనేయులు, స్వామి ,వెంకటేష్, భూపాల్ రెడ్డి, గణేష్, రాజు ,బీజేవైఎం మండల అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, బిజెపి నాయకులు కరుణాకర్, శ్రీకాంత్, మహేష్, కృష్ణ, నాగరాజు, కనక రాములు, ఉపాధ్యాయలు తదితరులు పాల్గొన్నారు.

వేగంగా అభివృద్ధి చెందుతున్న 'తెల్లాపూర్'

- నూతన మున్సిపల్ కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ

నవతెలంగాణ-రామచంద్రాపురం



రాష్ట్రంలోనే వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం 'తెల్లాపూర్' అని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సిమా అన్నారు. తెల్లాపూర్ నూతన మున్సిపల్ కార్యాలయాన్ని శుక్రవారం మంత్రి దామోదర్ లాంచనంగా ప్రారంభించారు. సుమారు రూ.15 కోట్లు విలువ చేసే వివిధ పనులను మంత్రి, ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. నూతన మున్సిపల్ కార్యాలయంతో పాటు గద్దర్ ఆడిటోరియం, భారీ జాతీయ జెండాను వివిధ మహానుభావుల విగ్రహాలను మరియు విద్యుత్ దీపాలను ఈ సందర్భంగా ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి దామోదర్ మాట్లాడుతూ.. రాజకీయాలు పక్కన పెట్టి ప్రాంతీయ అభిమానంతో అందరూ కలిసికట్టుగా అభివృద్ధి మార్గంలో నడవాలన్నారు. అభివృద్ధి విజన్‌తో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదన్నారు. తెల్లాపూర్‌లో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులకు సర్వీసు రోడ్డుకు మరియు ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలను అందిసా న్నారు. అదేవిధంగా ఈదులు నాగులపల్లి గ్రామంలోని 428 ఎకరాల భూమి టిపైలో ఉండడాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమీక్షిస్తానన్నారు. చెరువులు, కుంటలు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. ప్రకృతికి విరుద్ధంగా మనం పనులు చేయకూడదని పర్యావరణ పరిరక్షణ మన అందరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. తెల్లాపూర్ ను తెలంగాణ పురంగా మార్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేను చైర్మన్ కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ చైర్మెన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మెన్ రాములు గౌడ్, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీఓ వసంత కుమారి, కమిషనర్ సంగారెడ్డి, కౌన్సిలర్లు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పాఠశాల నిర్మాణానికి సహకరించండి

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్‌లో ఉన్న శ్రీనివాస్‌నగర్ కాలనీ ఐదుగుళ్ల పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో గల మండల్ ప్రైమరీ పాఠశాల శిధిల అవస్థలో ఉన్న కారణంగా అక్కడ నూతన భవన నిర్మాణానికి సహకరించాలని తెల్లాపూర్‌కు విచ్చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహను రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పంచింది సమస్య పరిష్కరిస్తా అని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.



యోగ కోసం సమయం కేటాయించుకోవాలి

నవతెలంగాణ-సిద్దిపేట

ప్రతి ఒక్కరూ యోగా చేయడం కోసం సమయం కేటాయించుకోవాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి అన్నారు. సిద్దిపేట వాసవి క్లబ్స్, వ్యాస మహర్షి యోగా సొసైటీ, భారత స్వాభిమన్ ట్రస్ట్, ప్రభుత్వ ఆయుష్ డిపార్ట్మెంట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో దశాబ్ది యోగ ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ బాలికల కళాశాల మైదానంలో సుమారు వేయి మందితో యోగ ఆసనాలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ మనిషి అనేక దీర్ఘకాలిక వ్యాధులే కాకుండా, ఎన్నో అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటుడని అన్నారు. యోగ, ధ్యానం, సూర్య నమస్కారాలు చేస్తే అనేక జబ్బులు రాకుండా, పూర్తి సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తారన్నారు. జిల్లాలో అనేక ప్రాంతాల్లో యోగా నేర్పిస్తున్న గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మూడు క్లబ్బుల అధ్యక్షులు మర్యాల వాణి, రవి, అర్వపల్లి హరికిరణ్, జిల్లా కార్యక్రమాల బాధ్యులు శ్రీనివాస్, మంకాల నవీన్, చింత రాజేంద్రప్రసాద్, వీరేశం, శంకర్, దుర్గయ్య, నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.



జీవితానికి యోగాతో ఎంతో మేలు !

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

ప్రతిరోజు యోగ చేయడం వల్ల మనిషి జీవితానికి ఎంతో మేలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ రజిత వెంకన్న అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని చైర్మన్ రజిత ఆధ్వర్యంలో ఎల్లమ్మ చెరువు కట్టపై యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రజిత మాట్లాడుతూ యోగా సాధన చేయడం వల్ల మీ మానసిక స్థితిని తక్షణమే మెరుగుపరుస్తుందన్నారు. యోగ శరీరానికి రిఫ్రెష్ శక్తిని ఇస్తుందని, శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికా ర్జున్, కౌన్సిలర్‌లు బొజు రమా దేవి, కోమటి స్వర్ణలత, పేరుకు భాగ్య రెడ్డి, పున్నసది, పద్మ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ప్రభుత్వాల వేధింపులు

- మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చాలా ధైర్యంగా ఉన్నారు.. ఏ తప్పు చేయలేదు
- ఎమ్మెల్యే కుటుంబీకులను కలిసి ధైర్యాన్ని ఇచ్చిన హరీష్

నవతెలంగాణ-పటాన్‌చెరు



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలైన బీజేపీ, కాంగ్రెస్‌లు బీఆర్ఎస్ నాయకులను బెదిరించి లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నాయని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డిలను కలిశారు. గురువారం వారి ఇళ్లల్లో ఈడీ అధికారులు సోదాలు చేసిన విషయం తెలిసిందే. ఈడీ అధికారుల తనిఖీల వివరాలను గూడెం బ్రదర్స్‌ను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే కుటుంబీకులను కలిసి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఈడీ, ఐటీ దాడులతో వేదిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో ఏలాంటి అవినీతి ఆస్తులు దొరకలేదన్నారు. బీహార్, గుజరాత్‌లలో నీట్ ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని తెలిపారు. ప్రశ్నాపత్రాలు లీకవుతున్నా అక్కడ ఈడీ అధికారులు ఎందుకు వారిపై దాడులు చేయటం లేదని ప్రశ్నించారు. మన రాష్ట్రంలో లక్ష కుటుం బాలు నీట్ పరీక్ష రాశారని, వారి భవిష్యత్తు అయోమంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఒత్తిడికి గురిచేస్తుందని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇళ్లు చుట్టూ తిరుగుతూ అధికారపార్టీ బెదిరింపు ధోరణినికి పాల్పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చాలా ధైర్యంగా ఉన్నారని, వారు ఏలాంటి తప్పు చేయలేదని చెప్పారు. ఈడీకి ఏలాంటి అక్రమ ఆస్తులు దొరకలేదన్నారు. ఇంట్లో చిన్న పిల్లలు ఏడుస్తున్నా, కర్కశంగా ఎమ్మెల్యే ఇంట్లో ఈడీ దాడులు చేయటం దారుణమన్నారు. మాకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని, ధర్మం గెలుస్తుందన్నారు. మాజీ మంత్రితో పాటు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, వంటేరు ప్రతాప్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, బూరుగడ్డ నగేష్ కురుమ, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అంబేద్కర్ గ్రౌండ్‌ను మినీ స్టేడియంగా మార్చాలి

- మరమ్మత్తులు చేపట్టాలి.. జిమ్‌ను ప్రారంభించాలి
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-సంగారెడ్డి



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రౌండ్‌ను మినీ స్టేడియర్‌గా మార్చాలని.. గ్రౌండ్‌కు మరమ్మత్తులు చేపట్టాలని సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని ఏవో పరమేశ్వర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రౌండ్‌కు మరమ్మతులు నిర్వహించాలన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా గ్రౌండ్‌కు రూ.25 కోట్ల మంజూరయ్యాయని చెబుతున్నా.. మరమ్మతులు మాత్రం నిర్వహించడం లేదన్నారు. ప్రభుత్వాలు మారినా గ్రౌండ్‌కు మాత్రం మరమ్మత్తులు నిర్వహించకపోవడం చాలా దారుణమన్నారు. ఈ గ్రౌండ్‌కు ఉదయం నుంచి వ్యాయామం కోసం వందలాది మంది వస్తుంటారన్నారు. విద్యార్థుల ప్రతిభ వెలుగు తీయడానికి ఈ గ్రౌండ్‌లోనే ఆటల పోటీలు కూడా నిర్వహిస్తారన్నారు. కానీ అధికా రులు ఇక్కడ ఉన్న సమస్యలు పట్టించుకోకపోవడం చాలా దారుణమన్నారు. గ్రౌండ్‌కు వచ్చే వారికి తాగడానికి కూడా మంచినీళ్ల ఏరాటు చేయలేని పరిస్థితిలో ఉన్నారని మండి పడ్డారు. ఇక్కడ గ్రౌండ్లో మూత్రశాల, మరుగుదొడ్లు, ఉన్న ఉప యోగం లేకుండా ఉన్నాయన్నారు. అందరికీ ఉపయో గపడే విధంగా మరమ్మతులు నిర్వహించాలని.. జిమ్ ఏర్పా టు చేయాలన్నారు. ఈ గ్రౌండ్‌కు రూ.30 కోట్లు మంజూరు చేసి మినీ స్టేడియంగా మార్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్దఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు శ్రీనివా స్ గౌడ్, శివ, విట్టల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు చోరీ.. కేసు నమోదు

నవతెలంగాణ-దుబ్బాక

ట్రాన్స్ ఫార్మర్ నుంచి వ్యవసాయ బోరు మోటర్లకు సరఫరా అయ్యే విద్యుత్ తీగలు చోరీకి గురైన ఘటన దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆకారంలో శుక్రవారం చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్ఐ వీ.గంగరాజు, విద్యుత్ శాఖ ఏఈ రామాంజనేయులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుబ్బాక మండలం ఆకారం గ్రామ శివార్లలో వ్యవసాయానికి విద్యుత్ కనెక్షన్లు ఇచ్చే స్థంభాల వద్ద నున్న రూ.26,500 విలువ కలిగిన 350 మీటర్ల (ఏబీ కేబుల్) విద్యుత్ తీగలను గుర్తు తెలియని దుండగులు చోరీ చేసినట్లు గుర్తించారు. విద్యుత్ ఏఈ రామాంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీ.గంగరాజు తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ..గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని, రాత్రిపూట ఆరు బయట నిద్రించవద్దని సూచించారు. ఇంటికి తాళం వేసి దూరప్రాంతాలకు వెళ్లేవారు పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని కోరారు.

డంపుయార్డ్ ఏర్పాటు చేయొద్దు

- అవగాహనా సదస్సు నేపథ్యంలో రైతుల రాస్తారోకో

నవతెలంగాణ-గుమ్మడిదల



వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన తమ దగ్గర డంపుయార్డ్ ఏర్పాట చేయొద్దని వివిధ గ్రామాల రైతులు రాస్తారోకో నిర్వహించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. డంపుయార్డ్ ఏర్పాటుపై గురించి వివిధ గ్రామాల ప్రజలతో మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా ఉన్నత అధికారులు అవగాహనా కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. అయితే రైతులు, ప్రజాప్రతినిధులు రైతు వేదిక వద్దకు వచ్చి సమావేశం బైకాట్ చేస్తున్నామంటూ చెప్పారు. తాహసీల్దార్ గంగాభవాని వారికి ఎంత నచ్చజెప్పడానికి ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. అంతేకాకుండా వారు వెంటనే అఖిలపక్షం ఆధ్వర్యంలో గుమ్మడిదల ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి జిల్లా లోకల్ బాడీ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. గుమ్మడిదల మండలం వ్యవసాయ ఆధారిత ప్రాంతం దయచేసి డంపుయార్డ్‌ను ఏర్పాటు చేయొద్దంటూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుమార్ గౌడ్, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నరసింగారావు, బీజేపీ ఓబీసీ జిల్లా కార్యదర్శి చెన్నంశెట్టి ఉద య్ కుమార్, పడమటి లక్ష్మారెడ్డి మద్దుల బాల్ రెడ్డి, మద్ది ప్రతాపరెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, మహిళా రైతులు అఖిలపక్ష నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

వేలం అద్దె చెల్లించలేమని వ్యాపారస్తుల అసహనం

నిర్దేశిత ధర పలుకపోవడంతో వేలం వాయిదా

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న 17 దుకాణాలకు శుక్రవారం ఎంపీఓ విష్ణువర్ధన్ అధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వేలం నిర్వహించారు. ప్రభుత్వాధికారుల ఆదేశానుసారం ఒక్కొక్క దుకాణానికి రూ.10,500 అద్దెగా అధికారులు ధర నిర్ణయించారు. నిర్దేశించిన ధర వేలంలో పలుకపోవడంతో 24న మళ్లీ యథావిధిగా వేలం నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి,గ్రామ పంచాయతీ సిబ్బంది, దుకాణాల వ్యాపారులు హజరయ్యారు. రూ.10,500 అద్దె చెల్లించలేమంటూ గత రెండేళ్ల క్రితం నిర్వహించిన వేలంలో ఒక్కొక్క దుకాణానికి రూ.7 వేలుగా ధర నిర్ణయించిన అధికారులు ఈ యేడు రూ.10,500 అద్దె ధరగా నిర్ణయించడం బావ్యంకాదని పలువురు వ్యాపారస్తులు అసహనం వ్యక్తం చేశారు. అధికారులు నిర్ణయించిన అద్దె భారమంత వినియోగదారులపై పడుతోందని, అంత ధర అద్దెగా చెల్లించడం తలకు మించిన భారమేనని వ్యాపారులు అధికారులకు తెలియజేశారు.

నవతెలంగాణ
మనసున్న తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
శనివారం | 22 జూన్ 2024 | www.navatelangana.com

తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్‌కు ఘన నివాళ్లు



నవతెలంగాణ-పటాన్‌చెరు

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయ శంకర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం పటాన్‌చెరు పారిశ్రామిక వాడలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వాసుపత్రి ఆవరణలో గల ప్రొఫెసర్ జయ శంకర్ కాంస్య విగ్రహానికి మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మెన్ భూపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ మంజు శ్రీ జైపా ల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, నాయకులు, అయినా కాశీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఫసల్వాదిలో వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-సంగారెడ్డి

ఫసల్వాది డబుల్ బెడ్ రూమ్ కాలనీలో డీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా రూ.15 లక్షలతో నిర్మించిన 100కేఎల్ కేపాసిటీ వాటర్ ట్యాంక్‌ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాగునీటి సమస్యను పూర్తిగా నివారించేందుకు గత ప్రభుత్వం కృషి చేసిందన్నారు. పెరుగుతున్న కాలనీల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా వాటర్ ట్యాంకులను నిర్మించి వినియోగంలోకి తీసుకువచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, కాసాల బుచ్చిరెడ్డి, జెడ్పీటీసీ సునీత మనోహర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ మనోహర్ గౌడ్, పట్నం రవితేజ, ఏఈ, ఎంపీడీవో, సంగన్న, గొల్ల రాజు, సాయన్న, డబుల్‌బెడ్ రూమ్ కాలనీవాసులు పాల్గొన్నారు.



ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువ లేనివని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కొనియాడారు. శుక్రవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన నష్టాలను, కష్టాలను.. తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని ప్రజలకు వివరిస్తూ, ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగలించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసాల బుచ్చిరెడ్డి, నరహరి రెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు, నర్సింలు, మనోహర్ గౌడ్, రశీదు,చక్రపాణి, జీవి శ్రీనివాస్ ,శ్రావణ్ రెడ్డి, విఠల్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలి

నవతెలంగాణ-ఝరాసంగం

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పచ్చదనం పెంపొందించాలని ఎంపీడీవో సుధాకర్ అన్నారు. మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలో అంతర్జాతీయ యోగా దినోత్సవంతో పాటుగా హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు గ్రామంలోని ప్రతి మహిళ సంఘం సభ్యురాలికి మొక్కుల పెంపకం పై అవగాహన కల్పించాలన్నారు. నాటిన మొక్కలను పెంచడంతో పాటు సంరక్షణ చేయాల్సిన బాధ్యత అందరూ తీసుకోవాలన్నారు. వర్షకాలం దృష్టిలో ఉంచుకుని రైతులు పొలాల గట్లపై చెట్లు పెంచే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపివో రాజ్‌కుమార్, సీసీ మల్లేశం, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాల పట్ల అప్రంతంగా ఉండాలి

నవతెలంగాణ-జోగిపేట

సైబర్ నేరాలు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జోగిపేట ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్ సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఆర్ఎం కళాశాలలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు, ఇవ్‌టీజింగ్ పైన అవగాహన కల్పించారు. వాటి వల్ల వచ్చే అనర్థాలను, దుష్ఫలితాలను విద్యార్థులకు వివరించారు. వాటి జోలికి వెళ్ళి లేనిపోని అనర్థాలను తెచ్చుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరసింహరెడ్డి, కరస్పాండెంట్ చంద్రశేఖర్, ఎస్ఐ-2 మోగులయ్య, ఏఎస్ఐ అంజయ్య , కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మహాబూబ్‌సాగర్ చెరువులో గుర్తు తెలియని వ్యక్తి శవం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని మహబూబ్‌సాగర్ చెరువులో గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైంది. సంగారెడ్డి పట్టణ ఇన్‌స్పెక్టర్ ఎన్.భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ శివారులోని మహబూబ్‌సాగర్ చెరువులో ఓ మృతదేహం ఉన్నదనే సమాచారం రాగా.. ఘటనా స్థలానికి పోలీసులు వెళ్ళి పరిశీలించారు. మృతుడు 35 నుంచి 40 ఏండ్ల మధ్య ఉంటాడని.. చామన ఛాయ రంగు కలిగి ఉన్నాడని పోలీసులు తెలిపారు. గుండ్రటి ముఖం ఉన్నదని.. ఎడమ వైపు ఛాతి పై 'మమత' అని తెలుగులో పచ్చ బొట్టు వున్నదన్నారు. ఎవరైనా మృతుడిని గుర్తు పడితే సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌కు 8712656718, 8712661830 ద్వారా సమాచారం అవ్వాలన్నారు.



మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి రూ.21 లక్షల సాయం

పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరిపి ఒప్పించిన ఆనంద్ కృష్ణా రెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం పారిశ్రామికవాడలోని స్నేహా లిఫ్ట్ పరిశ్రమలో కార్మికుడుగా పని చేస్తున్న తేజేశ్వరరావు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. పరిశ్రమ యాజమాన్యం బాధితులకు ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారం ఇస్తానని చెప్పడంతో.. బాధితులు ఆనంద కృష్ణారెడ్డికి తెలపడంతో ఆయన పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరిపి రూ.21 లక్షలను నష్టపరిహారం ఇచ్చేందుకు పరిశ్రమ యాజమాన్యం అంగీకరించింది. ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ... బతుకు తెరువు కోసం వచ్చి.. పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు తనవంతు కృషి చేస్తున్నన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కోర్టులో, స్కూల్స్‌లో, స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో యోగా దినోత్సవ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. ప్రతీ రోజూ యోగా చేయ డం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఆరోగ్య ఉండ డానికి ప్రతీ ఒక్కరూ యోగా అలవాటు చేసుకోవాలన్నారు.

జిల్లా పోలీసు పరేడ్‌గ్రౌండ్‌లో యోగా నిర్వహించిన యోగా కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏ.సంజీవరావు పాల్గొని మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశాను సారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో అడ్మిన్ ఆర్ఐ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో యోగా శిక్షకులు యాదవరెడ్డి యస్ఐ ద్వారా సిబ్బందితో యోగా ఆసనాలు సూర్య నమస్కారాలు, ప్రాణాయామం,తదితర ఆసనాలు చేయించారన్నారు. జూన్ 21న ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. యోగాతో శారీరక ధృఢత్యంలోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.

జహీరాబాద్ : జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మెన్ కె.సూరి కృష్ణ, జి.అనూష న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పారాలీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు. న్యాయమూర్తులు మాట్లాడుతూ.. యోగాతో మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుందన్నారు. యోగా ప్రాధాన్యత, యోగా వల్ల ఉపయోగాలు, నిత్య జీవితంలో యోగా యొక్క పాత్ర అనే అంశాలపై యోగా గురువు ఆంజనేయులు వివరించారు. అందరితో యోగ ఆసనాలు వేయించారు. కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, న్యాయవాదులు యోగ అభ్యసనం చేశారు. యోగ గురువు ఆంజనేయులు శిక్షణ ఇచ్చారు.

కొండాపూర్ : మండల పరిధలోని గంగారం ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యధికారి భీమ్ సింగ్ హాజరై మాట్లాడుతూ.. శరీరానికి, మెదడుకు మధ్య సమన్వయాన్ని కుదిర్చి, సమతుల్యతకు సహకరించే యోగాను ప్రతీ ఒక్కరూ అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం యోగా పోటీల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాఠశాలకు పేరు తెచ్చిన విద్యార్థులను సన్మానించారు. వారికి యోగా శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు విజయ్ కుమార్‌కి ప్రత్యేక వందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు పండరి నాయక్, కాంప్లెక్స్ ప్రజల ఉపాధ్యాయులు ఎలిజిబెత్, గ్రామ పెద్దలు నరసింహా రెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 'మహిళా సాధికారత కోసం యోగా' అని ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత, గీతం హైదరాబాద్ ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, హాస్పిటాలిటీ డిప్యూటీ డైరెక్టర్ అంబికా ఫిలిప్ ప్రసంగంతో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. యోగ సాధన వల్ల కలిగే ప్రయోజనాలను వారు నొక్కి చెప్పారు. యోగా సాధారణ అభ్యాసం ఒత్తిడిని అధిగమించడంలో సహాయ పడడంతో పాటు, ఆరోగ్యకరమైన శరీరం, మనస్సుకు ఎలా దారితీస్తుందో వారు వివరించారు. ఇతర బోధనా సిబ్బంది కూడా ఫిలిప్ జిడ్డరూ యోగా సాధనలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యోగా నిపుణుడు బాలకృష్ణ పాల్గొని యోగా సాధనను చేయించడంతో పాటు జీవితంలో యోగా శాస్త్రీయ ఔచిత్యం, ప్రాముఖ్యతలను సాధకులకు వివరించారు. ఈ వివరణలు పాల్గొనేవారికి అభ్యాసం గురించి లోతైన అవగాహనను పొందడంలో సహాయపడ్డాయి. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని గీతం స్పోర్ట్స్, స్టూడెంట్ లైఫ్ డైరెక్టరేట్లు ఎన్‌సీసీ యూనిట్ సమన్వయంతో నిర్వహించాయి. విద్యార్థులు, సిబ్బంది సంపూర్ణ శ్రేయస్సును ప్రోత్సహించడంలో విశ్వవిద్యాలయం నిబద్ధతను ఇది చాటిచెప్పింది.

రామచంద్రాపురం : హెచ్ఆర్డిసిలోని కాకతీయ హాల్లో యోగా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భెల్ పరిశ్రమ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కేబి రాజా, శ్రీనివాస్ రావులు హాజరై ప్రసంగించారు. జీవితంలో యోగ ఒక దినచర్యగా ప్రతి ఒక్కరు తన కుటుంబంలో అభ్యసించాలన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందనే భావనతో యోగాను తప్పనిసరిగా ఆచరించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. భెల్ పరిశ్రమలో పనిచేస్తున్న కుటుంబ సభ్యులందరూ యోగ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అందరూ దినచర్యగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు, డీజీఎంలు, డిఆర్ఓలు వివిధ కార్మిక సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

ఐడీఏబొల్లారం : బొల్లారం బీజేపీ పట్టణాధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి , జిల్లా నాయకుడు టి.రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బొల్లారంలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో సుమారు 50 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని యోగా చేసారు. ఈ సందర్భంగా యోగా ప్రాముఖ్యత, ఆవశ్యకతను వివరించారు. ప్రతీ ఒక్కరు నిత్యం యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు స్థానికులు స్వచ్ఛందంగా హాజరయ్యారు.

జోగిపేట : స్థానిక హైస్కూల్ గ్రౌండ్‌లో జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్లోబల్ రవి దాసియా వెల్ఫేర్ ఫౌండేషన్ ఇరోపి సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగా గురువు మాలాద్రి యోగాసనాలు చేసి చూపించారు. లయన్స్ క్లబ్ సహకారతో యోగా చేసే వారికి టీ షర్టులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పాండు, కమిషనర్ తిరుపతి, మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, వైస్ చైర్మెన్ ప్రవీణ్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎస్.జగన్ మోహన్ రెడ్డి, డాక్టర్ అనంతరెడ్డి, ఎస్.సురేందర్‌గౌడ్, ఎస్.కృష్ణారెడ్డి, ఆకుల రాంబాబు, పట్లోళ్ల ప్రవీణ్, అల్లే శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, రంగ సురేష్, మల్లేశం, గడ్డమీది సంతోష్, కౌన్సిలర్ చందర్, కాంగ్రెస్ నాయకులు డిజి వెంకటేశం, చిట్యాల మధు, లక్ష్మణ్, సతీష్, సెంటర్ ఇన్స్పెక్టర్ వినయ్, మెడికల్ అసోసియేషన్ నాయకుడు రమేష్, పట్టణవాసులు పురం లక్ష్మణ్, రాములు, తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగాడే నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, అనసూయ, శ్రీకాంత్, పండరి, అకాడమిక్ కోఆర్డినేటర్ గోపాల్ పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అందోలులో ఎన్‌సీసీ కేడెట్‌లు యోగా ప్రదర్శన నిర్వహించారు. యోగా దినోత్సవ ప్రాముఖ్యతను కేడేట్లకు పాఠశాల ఎన్‌సీసీ అధికారి ఎ.మాణయ్య వివరించారు. వ్యాయామ ఉపాధ్యా యులు వి.బిక్షపతి, ప్రధానోపాధ్యాయులు దేవదాస్ పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండల కేంద్రంలోని ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో విద్యార్థులకు యోగా ఆసనాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు యోగా గురువు ఎస్ బిక్షపతిరెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో ప్రతీ మనిషి యోగాసనాలతో జీవిత మనుగడను పెంపొందించుకోవాలన్నారు. ఆరోగ్యంగా ఉండడానికి ప్రతీరోజూ కనీసం అరగంట పాటు యోగా చేయాలన్నారు. విద్యార్థులకు యోగా ఆసనాలు వేయిస్తూ వాటి పనితీరుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, ఇన్చార్జి విద్యాధికారి రాంబాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మధుకర్, ఉపాధ్యాయులు అభిలాష్ బ్రహ్మం, ప్రసాద్, మేడ్చల్ జిల్లా యోగా సమితి అధ్యక్షులు పాతూరి సుధాకర్ రెడ్డి, యోగా గురువు పి భూలక్ష్మి సందుపటం కృష్ణ, నీరుడి బిక్షపతి, ఎస్ రాజేష్, వి రాంరెడ్డి, రవీందర్ రెడ్డి, సంజీవరెడ్డి, శంకర్ గుప్తా పుట్ట సత్తయ్య, శ్రీధర్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, విజయేందర్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.















విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

- జోగిపేట సీఐ అనిల్‌కుమార్
- ఎస్ఎంఏ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతులు



నవతెలంగాణ-జోగిపేట

విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జోగిపేట సిఐ అనిల్ కుమార్ సూచించారు. జోగిపేటలోని బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్నేహ మంజీర అసోసియేషన్ ఆధ్వర్యంలో 2023-24వలో పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించిన ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సంద్భంగా సీఐ మాట్లాడుతూ.. విద్యను ప్రోత్సహించేందుకు ఎస్ఎంఏ రావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలుగా సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. వాటిని సద్వినియోగపరచుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. అసోసియేషన్ ఆధ్వర్యలో క్రీడలను కూడా ప్రోత్సహించాలన్నారు. మండల విద్యాధికారి కృష్ణ మాట్లాడుతూ.. చాలా కాలంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. ఈ యేడు పది తరగతి ఫలితాల్లో మండలంలో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఎస్ఎంఏ అధ్యక్షకార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, రాంచెంద్రారెడ్డిలు మాట్లాడుతూ.. ఎస్ఏఎంఏ ఆధ్వ ర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించామని, అసోసియేషన్‌లోని పేద సభ్యులకు ఆర్థికంగా కూడా ఆదుకున్నా మన్నారు. భవిష్యత్తులో ఎన్నో కార్యక్రమాలు చేపడతామన్నారు.

నగదు బహుమతులను అందజేసిన సీఐ..

జోగిపేటలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంచి ప్రతిభను కనబరిచిన మొదటి బహుమతి దేవకి నందన్, 9.7 గ్రేడ్ సంపాదించిన తులసీరాం, రఘు, వివేక్‌లకు ద్వితీయ బహుమతుల క్రింద నగదును సీఐ అనిల్‌మార్, ఎంఈఓ బండి కృష్ణ, హెచ్ఎం నరేష్‌కుమార్, ఎస్ఎంఏ అధ్యక్షుడు సీహెచ్ గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంచెంద్రారెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు అధ్యక్షుడు నరోత్తం రెడ్డి, వ్యాఖ్యాత మౌలానా, ఎస్ఎంఏ ఉపాధ్యాక్షుడు కేశాగౌడ్, కోశాధికారి రామకృష్ణ, సభ్యులు కొత్త శ్రీనివాస్, కుమార్, నర్సింలు, బి.శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, కాల్వ ప్రతాప రెడ్డి,విఠల్‌శర్మ, మాణిక్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

పత్తి సాగులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-జోగిపేట

పత్తి పంట సాగులో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆందోల్ మండల వ్యవసాయ అధికారి విజయరత్న సూచించారు. అందోల్ మండలంలోని అక్సాన్పల్లి గ్రామంలో గల పత్తి పంటను శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పత్తి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పత్తి పంట సాగుకు నల్లరేగడి భూములు అనుకూలమన్నారు. జూన్ నుంచి జులై 20వ తేదీ వరకు పత్తి విత్తనాలు విత్తుకోవచ్చు అని.. జులై 20 తర్వాత విత్తితే దిగుబడులు తగ్గుతాయన్నారు. పత్తిలో కలుపు నివారణకు విత్తిన 24 నుంచి 48 గంటల లోపు ఎకరానికి 1.2 లీ పెండిమేధాలిన్ 30శాతం, లేదా 700 మిలీ పెండిమిధాలిన్ 38.7శాతం సి.ఎస్ లేదా అల్లా క్లోర్ 50 శాతం 1.5 -2 లీ, 200లీటర్ నీటికి కలిపి నేలపై పిచికారి చేయాలన్నారు. నెలరోజుల పంటలో గట్టి వెడల్పాటి కలుపు నివారణకు క్విజ్ లోపాప్ ఈథైల్ 400 మిల్లీలీటర్లు లేదా ప్రాపాక్వి జఫాస్ 250ఎంఎల్, పైరిత్రై యోబాక్ సోడియం 6వాతం క్విజ్లో పాప్ ఈథైల్ 4శాతం, ఈసి, 500 ఎంఎల్ 200 లీటర్ నీటిలో కలిపి ఎకరాకి పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా ఎకరాకు 110 కిలోల యూరియా 150 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ట్ లేదా 50 కిలోల డిఏపి మరియు 40 కిలోల మ్యురిట్ ఆఫ్ పొటాష్ వేయాలన్నారు. భాస్వరం ఎరువుని మొత్తాన్ని దుక్కిలో లేదా విత్తిన 15 రోజులలోపు వేసుకోవాలన్నారు. 20, 40, 60, 80 రోజుల్లో 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ కలిపి నాలుగు సార్లు వేసుకోవాలన్నారు. పై పాటుగా డిఏపీ లేదా 2020-13 లాంటి కాంప్లెక్స్ చెరువులను వాడొద్దని సూచించారు.

అక్రమ్‌ను పరామర్శించిన కాటా శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపాల్టీ మైనార్టీ అధ్యక్షుడు అక్రమ్ ఇటీవల హార్ట్ స్ట్రోక్‌కి గురయ్యాడు. చికిత్స అనంతరం నివాసానికి చేరుకోగా.. పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎటువంటి ఆపద వచ్చినా తాను వెన్నుండి సహకరిస్తానని భరోసానిచ్చారు.



బీఆర్ఎస్ పార్టీ బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ-కొండాపూర్

మారేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బుచ్చయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.. పార్టీ నుంచి మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును మృతుడి భార్య అనితకు శుక్రవారం సంగారెడ్డిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దురదృష్టవశాత్తు మరణించినా వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. పార్టీ బీమా చేయించారన్నారు. బీమా చెక్కు అందుకున్న అనితా మాట్లాడుతూ.. ప్రమాద బీమా సాయాన్ని మరిచిపోలేమన్నారు. తన భర్తకు బీఆర్ఎస్ సభ్యత్వం ఉండటంతో పార్టీ కొండాపూర్ మండలాధ్యక్షులు విఠల్ సూచనల మేరకు పార్టీ ప్రమాద బీమాకు దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో రూ.2 లక్షల చెక్కు మంజూరైందన్నారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు విఠల్, గోవర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు మాణిక్ ప్రభు, పీఏంఎస్ చైర్మెన్ రాజు,నర్సింలు, ప్రభూ తదితరులు పాల్గొన్నారు.

నీట్ పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి





నవతెలంగాణ-సంగారెడ్డి, నారాయణఖేడ్‌రూరల్

నీట్ పేపర్ లీకేజీ విచారణ జరిపించాలని.. ఎన్‌టీఏను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఐబి నుంచి కొత్త బస్టాండ్ వరకు, నారాయణఖేడ్ డివిజన్ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అంబేద్కర్ భవనం వరకు ర్యాలీ నిర్వహించారు. నారాయణఖేడ్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, నారాయణఖేడ్‌లో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి మిడిదొడ్డి పవన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ దత్తు రెడ్డి మాట్లాడుతూ.. నీట్ పరీక్ష లీకేజీపై కేంద్రం స్పందించకుండా, ఎవరైతే గ్రేస్ మార్కులు పొందారో వారి స్కోర్ కార్డులు రద్దు చేసి, వారికి మళ్ళీ రీ -ఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలు పక్కదారి పట్టించడమే అన్నారు. దీని వల్ల నీట్ ర్యాంకులు తారుమారు అయ్య గందరగోళం ఏర్పడుతుందన్నారు. నీట్ పరీక్షపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయకుండా, ఎన్‌టీఏ ఏకపక్షంగా వ్యవరిస్తున్నదన్నారు. పరీక్ష కంటే ముందు రోజు బీహార్‌లోని పాట్నాలో 13మందిని పేపర్ లీకేజీ విషయంలో అరెస్టు చేశారన్నారు. హర్యానాలో కూడా ఒకే సీరియల్ నెంబర్ కల్గిన ఎనిమిది మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయన్నారు. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో కూడా ఇలాంటి లీకేజీ అంశాలు ముందుకొచ్చాయన్నారు. వాటిపై విచారణ జరపకుండా కేవలం గ్రేస్ మార్కులు మాత్రమే రద్దు చేసి రీ ఎగ్జామ్ పెట్టడం అంటే నీట్ అవకతవకలు పక్కన పెట్టి విస్మరించడమే అవుతుందన్నారు. కేంద్రం, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మాత్రమే నీట్ ర్యాంకులు, పేపర్ లీకేజీ ఆరోపణలు ఉన్నాయని వాటిపై తక్షణ మే సుప్రీంకోర్టు నేతృత్వంలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రీ-ఎగ్జామ్ నిర్వహించి, ఎన్‌టీఏను రద్దు చేసి. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌టీఏ చైర్మెన్, డైరెక్టర్లను తప్పించాలని.. వారిపై సీబీఐ విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ నాయకులు , రవి,కార్తీక్, వికాస్, మహేశ్, కుమార్, శ్రీకాంత్, డివైఎఫ్ఐ, నాయకులు, ప్రవీణ్, సాయి, నారాయణఖేడ్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు ప్రకాష్ రాథోడ్, ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు నెహ్రూ నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు జరిగిన అన్యాయంపై ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యతవహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమ సింగ్, మోహన్,సురేష్,దేవిదాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
3
శనివారం | 22 జూన్ 2024 | www.navatelangana.com

తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన సంయుక్త కలెక్టర్




నవతెలంగాణ - నిజాంపేట

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం మెదక్ అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న తహశీల్దార్ కార్యాలయం శిథిలావ్యవస్థలో ఉండడంతో వర్షాకాలం రావడంతో ఫైళ్లు తడుస్తున్నాయని వేరొక చోటకి కార్యాలయం మార్చడం కోసం, గ్రామానికి చెందిన పంజా మహేందర్ తన సొంత బిల్డింగు స్థలాన్ని పరిశీలించామని తెలిపారు. ఆర్ అండ్ బి, ఈఈతో మాట్లాడి త్వరతగతిన నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ సురేష్ కుమార్‌కు ఆదేశించారు. ఇంటి నిర్మాణం కొరకై ఇసుక అవసరం ఉన్నవారు తహసిల్దార్ కార్యాలయంలో అనుమతి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగాధర్ గౌడ్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్ గౌడ్, రవి, కార్యాలయ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు మహేందర్ , సత్యనారాయణ రెడ్డి, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, నజీరుద్దీన్ ,తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-పాపన్నపేట : అనుమానాస్పద స్థితిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఏఎస్ఐ సంగన్న తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. టేక్మాల్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి మల్లయ్య (67) మేస్త్రీగా పని చేస్తున్నాడు. ఈ నెల 19న సాయంత్రం సమయంలో బయటకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్ళాడు. రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదు. మరుసటి రోజు ఉదయం మిన్పూర్ శివారులో కల్వర్టు వద్ద మల్లయ్య పడి ఉన్నాడని అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. దీంతో కుటుంబీకులు అక్కడికి చేరుకుని చికిత్స కోసం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కుటుంబీకులకు అనుమానం వచ్చి గ్రామంలో విచారించగా అదే మండలం సంగ్యాతండాకు చెందిన ఓ వ్యక్తితో 19న సాయంత్రం వెంకటాపూర్ డంపింగ్ యార్డు వద్ద మద్యం సేవించారు. అనంతరం ఇద్దరు కలిసి పాపన్నపేటకు వచ్చి మళ్ళీ మద్యం సేవించినట్లు తెలిసింది. మల్లయ్య మృతిపై అనుమానం ఉన్నట్లు భార్య వీరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ పేర్కొన్నారు..

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి



నవ తెలంగాణ మెదక్ టౌన్

మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ఆయన ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మరచిపోరన్నారు. తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తిండిపోయే వ్యక్తి జయశంకర్, ఉద్యమకారుడి నుంచి మహోపాధ్యాయుడి దాకా ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలను తెలంగాణ ప్రజలు, భవిష్యత్ తరాలు గుర్తుంచుకునే విధంగా వారి సంకల్ప బలం రాష్ట్ర సాధనకు చేసిన నిర్విరామ కృషి అంచలంచెలుగా ఆశయ ఆలోచనలకు పదును పెడుతూ, రాష్ట్ర సాధనకు ఆయువుపట్టు అయినారన్నారు. అందరి హృదయాలలో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కార్యదర్శి గడ్డమీద కృష్ణ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, భీమరి. కిషోర్ కుమార్, నాయకులు మోచి. కిషన్, నగేష్ మహమ్మద్, దత్తు, వేణు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులు



నవతెలంగాణ-తూప్రాన్

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా తూప్రాన్‌లో ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన వ్యూహరచనలు ,సేవలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులను ఎంతో ఉత్సాహంగా ఉద్యమంలో పాల్గొనేటట్లు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరాలను రాష్ట్ర ప్రజలకు వివరించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రొఫెసర్ జయశంకర్‌కు ప్రత్యేకమైన స్థానం ఉంటుందని బీఆర్ఎస్ నాయకులు గుర్తు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు మన్నె శ్రీనివాస్, నాయకులు శ్రీధర్ చారి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చారి పాల్గొన్నారు.

పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తువులను అందించారు. అలాగే యోగ డే సందర్భంగా విద్యార్థులచే యోగ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము కల్పిస్తున్న పథకాలను విద్యార్థుల తల్లిదండ్రులు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వినయ్,వినోద్, శ్వేత,బాల్ లక్ష్మి,వివో లక్ష్మి, పాఠశాల చైర్ పర్సన్ శ్వేత, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బడి పిల్లల దప్పిక తీర్చిన ఎంఎస్ఎన్ఓ



నవతెలంగాణ-నిజాంపేట్


మండల పరిధిలోని నస్కల్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రైమరీ పాఠశాలకు సంబంధించిన మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎన్నికలకు ముందు బోరు వేయడం జరిగింది. ఆ బోర్‌లో మోటర్ బిగించి బడి పిల్లలకు నీటి సౌకర్యాన్ని తీర్చిన మైనంపల్లి హనుమంతరావు స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావుకు నస్కల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీపీ సిద్దరాములు, నాతి లక్ష్మా గౌడ్, మెట్టు వెంకట్, దుబాసి నర్సింలు, పాకాల దేవరాజ్, సులేమాన్, దొంతరమైన శీను, సాకలి శ్రీనివాస్, బోర్ర సాయిలు, మంగలి దేవరాజ్, కొమ్మట శ్రీనివాస్, చాకలి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

పేటలో ఏరువాక సందడి



నవతెలంగాణ-పెద్దశంకరంపేట శ ఏరువాక పురస్కరించుకొని పెద్దశంకరంపేటలో రైతుల సందడి నెలకొంది. ఈ నెల 22న శనివారం ఏరువాక పౌర్ణమి కావడంతో శుక్రవారం రైతులు తమ పశువులను అందంగా అలంకరించడానికి సిద్ధమ య్యారు. ముక్కుతాడు గంటలు ఇతర కాలర్లతో తయారు చేసిన పంతలను పశువులను అలంకరించేందుకు ఆయా గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చి దుకాణాల వద్ద కొనుగోలు చేశారు. పండుగ సందర్భంగా రైతులు తమ పశువులకు పిండి వంటలతో చేసిన పదార్థాలను నైవేద్యంగా సమర్పించిన తరువాత ఖరీఫ్ సీజన్ పనులు ప్రారంభిస్తారు.

పోతాన్ పల్లిలో గ్రామసభ



నవతెలంగాణ-తూప్రాన్ : పోతాన్ పల్లిలో సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెహగల్ ఫౌండేషన్ నుంచి అసిస్టెంట్ ప్రోగ్రాం లీడ్ వేమనారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు గ్రామ ప్రజలు, రైతులతో తాజా మాజీ సర్పంచ్, వార్డు సభులు,గ్రామ ప్రజలతో కలిసి ఉత్తమ గ్రామీణ ఇనీషియెటు ప్రాజెక్టు గురించి వివరించారు. 30 మంది గ్రామ ప్రజలతో గ్రామీణ అభివృద్ధి కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్ ,శ్రావణ్, సునీత,ఆదిలక్ష్మి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కారింగుల సిద్ధి రెడ్డి, అంజిరెడ్డి, రాంరెడ్డి, మహమ్మద్ అలీ,బాలసాయి శ్రీరాములు, గూల్ల సిద్ధిరాములు,నల్ల ఇంద్రసేనారెడ్డి, బాలసాయి హరిప్రసాద్,తలారి కిష్టయ్య,గూళ్ల శేఖర్,గుర్రం శ్రీకాంత్,ఎర్ర భూదయ్య, గూళ్ళ పర్శరాములు, దుర్గం మల్లేశ్,తలారి మల్లేష్ , రాజోల్ల బిక్షపతి, రఫిక్ అహ్మద్, అస్లం, వడ్ల రాజు, ఎర్ర యాదగిరి, అశోక్,గుర్రం యాదగిరి, కేతావత్ రాజు,నామ్య చంద్రశేఖర్ రెడ్డి, తలారి దుర్గయ్య,ఎర్ర స్వామి, చాకలి స్వామి, నల్ల మహిపాల్ రెడ్డి, లింగ బాలమల్లు, గుర్రం నర్సింలు, వట్టూరి శ్రీను, వట్టూరి రవి, బర్రె నర్సయ్య,పంచాయతీ కార్యదర్శి మౌనిక,అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాలు , సిఏ శభాన తదితరులు హాజరయ్యారు.

యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం



అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవ తెలంగాణ-మెదక్ టౌన్



ప్రతినిత్యం మన దైనందిక జీవితంలో యోగా చేయడం వల్ల శారీరక మానసిక రుగ్మతలు దూరమవుతాయని, యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా యువజన, క్రీడా శాఖ, వశిష్ట యోగా కేంద్రం సంయుక్తంగా శుక్రవారం మెదక్ స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు జ్యోతి ప్రజ్వలన కావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా దినోత్సవం నిర్వహిస్తారన్నారు. యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు ఆధ్యాత్మిక, ప్రయోజనాలు కలుగుతాయన్నారు. వీటిపై అవగాహన పెంచుకోవడం కోసమే ప్రతి ఒక్కరూ ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించుకోవాలన్నారు. యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని, మనుషులలో ఉన్న ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి, వారిని నిరాశ, నిస్పృహల నుంచి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందన్నారు. అనంతరం యోగా గురువు రవి నాయక్ ద్వారా యోగాలో ఉన్న అన్ని అంశాలను సాధన చేశారు. యోగ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, యోగా గురువులు రవి, దామోదర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ చంద్ర గౌడ్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు ఆనందం, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ కిరణ్, ఫుట్బాల్ అథ్లెటిక్స్ క్రీడాకారులు, సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ మెంబర్స్ ఉద్యోగులు ఆయుష్ బృందం వివిధ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా కాంగ్రెస్ పార్టీ

- నీట్ పరీక్ష లీక్‌పై విచారణ చేపించాలి
- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్
- ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం





నవ తెలంగాణ-మెదక్ టౌన్

నిరుపేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల పక్షాన కాంగ్రెస్ పార్టీ అండగా నిలపడుతుందని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నీట్ పరీక్ష పత్రం లికేజిపై క్షుణ్ణంగా విచారణ జరిపి పరీక్ష పత్రం లీకేజి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నీట్ పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పేదింటి బిడ్డలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటం చేస్తున్నామన్నారు. ఒక వేళ న్యాయం చేయకపోతే పేద విద్యార్థుల కోసం గట్టిగా కొట్లాడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, పీసీసీ నాయకులు సుప్రభాత్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ఆవుల రాజిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని కోరుతూ నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా చేపట్టారు, అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్లే నీట్ పేపర్ లీకైందని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీ కావడం వల్ల 24 లక్షల మంది విద్యార్థు లకు నష్టం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనంగా ఉండడం బాధాకరమన్నారు. యు జి సి చైర్మన్ జగదీష్ కుమార్, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నిర్లక్ష్యం వల్లే నీట్ పేపర్ లీకేజ్ అయిందని వెంటనే వారు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుప్రభాతారావు, సుహాసిని రెడ్డి, రవీందర్ రెడ్డి, నవీన్ గుప్తా, గంగాధర్, అశోక్ గౌడ్, సుదర్శన్ గౌడ్, అశోక్, సురేష్, సుజాత, శ్రీనివాస గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత









నవతెలంగాణ-కౌడిపల్లి

యోగాతో మానసిక ప్రశాంతత సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని రాయిలపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లవీన జ్యోతి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాయిలపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి యోగ ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు లవీన జ్యోతి మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం ద్వారా అనేక రోగాలు దూరం అవుతాయని మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. నిత్యం యోగాసనాలు జ్ఞానం చేయడంతో ఏకాగ్రతను పెంచుతూ శరీరంలో అన్ని అవయవాలకు రక్త ప్రసరణ మెరుగుపర్చుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, జగదీశ్వర్, కవిత, లక్ష్మి, అనిల్ ప్రసాద్ రెడ్డి, కృష్ణవేణి, కృష్ణమూర్తి,దీపిక, లక్ష్మీనారాయణ పిఈటి కృష్ణగౌడ్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ -పాపన్నపేట

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రమేష్, ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచేత రకరకాల యోగాసనాలు చేయించారు, అనంతరం యోగా వలన కలిగే లాభాల గురించి క్షుణ్ణంగా వివరించారు. యోగ వలన ఆరోగ్యం, తెలివితేటలు పెంచుకోవడం రోగాలకు దూరంగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేష్, అంజాగౌడ్, మంగ నరసింహులు, చేన్నమ్మోల కిషన్, యాదయ్య, అనిల్, రియజ్,నింగప్ప, కృష్ణ, భట్టు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలోని విద్యార్థినీల చేత శుక్రవారం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కమల ఆధ్వర్యంలో యోగాసనాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ కమల మాట్లాడారు. అనునిత్యం యోగాసనాల ద్వారా అనారోగ్య బారిన పడకుండా శరీరాన్ని కాపాడుకుంటామన్నారు. యోగాసనాల వలన ఆయుష్షును కూడా పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. మనసు నిగ్రహణశక్తి శరీరాకృతి, దృఢమైన సంకల్పం ఏకాగ్రత మనశ్శాంతి వంటివి యోగాసనం ద్వారా సిద్ధిస్తాయన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

అంతర జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు మురళి మోహన్ ఆధ్వర్యంలో పీఈటీ ఉపాధ్యాయుడు శ్రీధర్ రెడ్డి విద్యార్థులకు యోగ కార్యక్రమం నిర్వహించారు. యోగా కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు ఆధ్యాత్మిక, ప్రయోజనాలు కలుగుతాయన్నారు. యోగాపై అవగాహన పెంచుకోవడం కోసం ప్రతి ఒక్కరూ యోగా నేర్చుకోవాలని పేర్కొన్నారు. యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని, మనలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి, వారిని నిరాశ, నిస్పృహల నుంచి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎమ్.ఎస్.ఓ రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మెదక్ టౌన్

బీజేపీ ఓబిసి రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని స్టేడియంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు ఆకుల రవి, దేవేందర్ రెడ్డి, కరుణాకర్ యోగా గురువులను గడ్డం కాశీనాథ్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం ప్రపంచంలోని వివిధ దేశాలను ఒకతాటిపై తీసుకువచ్చి యోగా వలన కలుగు ప్రయోజనాలు ప్రపంచశాంతికి యోగ ఎలా దోహదపడుతుందో వాటి పరిణామాలు శాంతికి నిలయంగా మారుతాయన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొదలు పెట్టిన ఈ యోగ కార్యక్రమం ఇప్పుడు ప్రపంచ నలుమూలల కొన్ని కోట్లాదిమంది యోగ చేయడం అభినందనీయమని యోగా వలన మానవ శరీరంలోని ప్రతి అణువణువు తమ ప్రాణవాయువును పెంచుతుందన్నారు. సైంటిస్టులకు సైతం అందని రుగ్మతలకు యోగా మాత్రమే పరిష్కారమని గడ్డం కాశీనాథ్ తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుభాష్ గౌడ్, శబరిమాత, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, గోవిందరాజ్, మల్లారెడ్డి, కల్కి అశోక్, ఉపాధ్యాయులు బాలు, వేణుగోపాల్, బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని పెద్దశంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో యోగా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఆచార్యులు వీరప్ప ఆచార్యులు జైహింద్ రెడ్డిలు విద్యార్థులతో పలు యోగ ఆసనాలను వేయించారు. యోగా చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు శ్రీనివాస్ మాతాజీలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా శ్రీసరస్వతీ సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం యోగాసన కార్యక్రమాలు చేపట్టారు. యోగాసనాలతో మంచి ఆరోగ్యాన్ని పొందడం జరుగుతుంద అధ్యాపకులు సూచించారు. ప్రతిరోజు ఉదయం మేల్కొనగానే యోగా చేసినట్లయితే, ఆరోగ్య సమస్యలను దూరం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త స్వర్గం వెంకటనారాయణ, ఆర్ఎస్ ఎస్ కార్యకర్తలు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు

తూప్రాన్ మున్సిపాలిటీలో..

తూప్రాన్ మున్సిపల్ పరిధిలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా క్లాసులు నిర్వహించారు. యోగాసనాలతో ఆరోగ్యానికి సంబంధించిన సూచనలతో పాటు యోగా వల్ల శరీరానికి జరిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కనీస మద్దతు ధరలో రైతులకు ద్రోహం చేయొద్దు

తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొంత బాగయ్య

నవతెలంగాణ పెద్దశంకరంపేట



ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరల (ఎంఎస్‌పి)లో నరేంద్ర మోడీ ప్రభుత్వం మరోసారి అబద్ధాలు చెబుతూ, రైతులను మోసం చేస్తోందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొంత బాగయ్య విమర్శించారు. శుక్రవారం నిర్వహించిన తెలంగాణ రైతు సంఘం శంకరంపేట్ మండల విస్తృత సమావేశంలో భాగయ్య మాట్లాడుతూ ఉత్పత్తి వ్యయానికన్నా 50శాతం ఎక్కువగా కనీస మద్దతు ధరను ఇస్తున్నామని కేంద్రం చెప్పుకుంటోందన్నారు. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి చాలా మోసపూరితమైన చతురతతో మాట్లాడుతూ, ఉత్పత్తి వ్యయాని కన్నా ఒకటిన్నర రెట్లు ఎక్కువగా ఖరీఫ్ పంటలకు ఎంఎస్‌పిని ఆమోదించినట్లు ప్రకటించారు. కార్పొరేట్ మీడియా వెంటనే ఈ విషయాన్ని పట్టేసుకుందన్నారు. దీనిపై విమర్శనాత్మకమైన విశ్లేషణలు ఏమీ లేకుండానే ప్రభుత్వానికి అనుకూలంగా ప్రచారాన్ని చేపట్టిందన్నారు. ఈ ప్రచారాలన్ని వాస్తవానికి సుదూరంగా వున్నాయనేది సుస్పష్టమన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు మేరకు సిటు ప్లస్ 50శాతం ఎంఎస్‌పి ఇస్తామని 2014లో ఇచ్చిన హామీని దారుణంగా ఉల్లంఘించిందన్నారు. దీనికన్నా చాలా తక్కువగా వుండే ఎటు ప్లస్ ఎఫ్ఎల్ ప్లస్ 50శాతం ఫార్ములాకు మారిపోయిందన్నారు. వ్యవసాయ ఉపకరణాల వ్యయం, ధరలపై కమిషన్ (సిఏసిపి) వ్యయ అంచనాల ప్రకారం చూసినా ఎంఎస్‌పికి సిటు ప్లస్ 50శాతానిక ఎక్కడా పొంతన లేకుండా వుందన్నారు. 14 ఖరీఫ్ పంటలకు ప్రకటించిన మద్దతు ధరలను చూస్తే ఈ విషయం స్పష్టమై పోతోందన్నారు. వరి, పత్తి, జొన్న వంటి పంటలకు సంబంధించి రాష్ట్రాలు ఇచ్చిన సిటు అంచనాలను పరిగణనలోకి తీసుకున్నా ఈ వ్యయ లెక్కింపుల్లో తేడాలు బాగా తెలుస్తున్నాయన్నారు. పెరిగిన ఎరువుల ధరలు, నీటిపారుదల వ్యయం వంటి వాటిని కేంద్రం అస్సలు పరిగణనలోకి తీసుకోలేదని దీన్ని బట్టి తెలుస్తోందన్నారు. సమాచార, ప్రసార శాఖ మంత్రిగా ఆయన ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయకూడదన్నారు.

లీకేజీల ప్రభుత్వాలు కూలిపోవడం ఖాయం



- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య.

నవతెలంగాణ-అక్కన్నపేట

పేపర్ లీకేజీలతో ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య అన్నారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వం విద్యావ్యవస్థపై అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ అంబేద్కర్ కూడలి వద్ద నిరసన తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పేపర్ లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడి, చివరికి నామరూపాలు లేకుండా పోయిందన్నారు. ఇలా విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే ఏ ప్రభుత్వమైన నిలబడలేదని, త్వరలోనే ఈ ప్రభుత్వం కూడా కూలిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతల మల్లారెడ్డి, మల్లంపల్లి ఎంపీటీసీ వేముల శ్రీనివాస్, ధారవత్ తిరుపతి నాయక్, వివిధ శాఖల అధ్యక్షులు చింతల బాలరాజు, బెజ్జంకి సారయ్య, కరోంటోతూ రవి, అక్బర్, పులికాశి రమేష్, కాశబోయిన ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు పత్తిపాక త్రిమూర్తి, చొక్కం గణేష్, నకీర్తి మునిరాజ్, భాస్కర్ నాయక్, లింగాల కనుకయ్య, కాశబోయిన వెంకటయ్య, బొమ్మ నవీన్, తొందూరి ఎల్లయ్య గుగులోతు రాజు నాయక్, అర్జున్ నాయక్, రాజయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



నవతెలంగాణ-మద్దూరు

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మద్దూరు మండలంలోని లద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్టువర్డ్ సన్, ఆధ్వర్యంలో రేబర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో యోగా దినోత్సవం నిర్వహించారు. అదేవిధంగా గాగిల్లాపూర్, ప్రాథమిక పాఠశాలలో యోగ దినోత్సవాన్ని ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా. ప్రతి ఒక్కరు రోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని వారు తెలిపారు. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న ప్రకటించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు లేక రైతుల ఇబ్బందులు



- జిల్లాలో 5.51 లక్షల ఎకరాలలో పంట సాగుకు అధికారుల అంచనా
- నారు పోయన్న... వద్ద ఆలోచనలో రైతులు

నవతెలంగాణ - సిద్దిపేట

రైతు ఏ పంట పండించాలన్న సాగునీరే ముఖ్యం. కానీ నేడు వర్షాలు ఎక్కువగా కురువకపోవడంతో, సాగుకు అనుకూలంగా లేకపోవడంతో జిల్లావ్యాప్తంగా రైతులు వర్షాల రాక కోసం ఎదురుచూస్తున్నారు. . జిల్లావ్యాప్తంగా 5.51 లక్షల ఎకరాలలో వివిధ రకాల పంటలను రైతులు వేయనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకు అనుగుణంగా అవసరమగు విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచారు. కానీ ఈ వర్షాలను చూస్తుంటే నారు పోయన్న... వద్ద అనే ఆలోచనలో రైతులు ఉన్నట్లు తెలుస్తుంది.

జిల్లా వర్షపాతం

జిల్లావ్యాప్తంగా జూన్ నాటికి 104.9 మిమీ వర్షం కురువాల్సి ఉంది. కానీ నేటికీ భూములు పూర్తిస్థాయిలో తడిసి లేదు. జిల్లాలో చిన్నకోడూర్, కోహెడ, హుస్నాబాద్ , అక్కన్నపేట, నంగునూరు, గజ్వేల్, మద్దూర్, దుల్మిట మండలాలలో అధిక వర్షం కురిసింది. సిద్దిపేట రూరల్, బెజ్జంకి, తొగుట, మిరుదొడ్డి, రాయపోల్ , వర్గల్, నారాయణరావుపేట, అక్బర్ పేట భూంపల్లి, కుకునూరుపల్లి మండలాలలో సాధారణ వర్షపాతం నమోదయింది. దుబ్బాక, సిద్దిపేట అర్బన్, దౌల్తాబాద్, ములుగు, మర్కుక్ , కొండపాక, చేర్యాల మండలాలలో తక్కువ వర్షపాతం నమోదయింది. అన్ని మండలాలలో కంటే కొమరవెల్లి మండలంలో 62.7 శాతం తక్కువ వర్షపాతం నమోదయింది. జిల్లావ్యాప్తంగా 5.51 లక్షల ఎకరాలలో పంట సాగు రైతులు చేయనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మూడు లక్షల ఎకరాలలో వరి, 1.80 లక్షల ఎకరాలలో పత్తి, 60 వేల ఎకరాలలో మొక్కజొన్న పదివేల ఎకరాలలో కందులు, వేయి ఎకరాలలో పెసర, ఇతర కూరగాయల పంటలు సాగు చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. వాటికనుగుణంగా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



రైతులు అధైర్య పడొద్దు...

మహేష్, ఇంచార్జ్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి.

వర్షాలను చూసి రైతులు అధైర్య పడవద్దు. జూలై 15 నాటికి కూడా వ్యవసాయం చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. వర్షాలు కురిస్తేనే విత్తనాలు నాటాలి. జులై చివరి నాటికి వరి పంట సాగు చేసుకోవడానికి కూడా అవకాశం ఉంది. రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాం. రైతులు కురిసిన వర్షాల ఆధారంగా వ్యవసాయాన్ని చేయాలి.

మినీ వాటర్ ట్యాంక్‌కు భూమి పూజ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం అంతకపేట గ్రామంలో మంచినీటి మినీ ట్యాంక్‌కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈ రుహిన తక్సిన్ హాజరయ్యారు. ఐలయ్య మాట్లాడుతూ గుడికి వచ్చిన భక్తులు మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్నారని, మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపిన వెంటనే మినీ ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. త్వరలోనే ట్యాంక్ నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలియజేశారు. అలాగే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి చైర్మన్ రామంచ హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాశబోయిన రవి, ఉపాధ్యక్షుడు బండి శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు సలేంద్ర పెద్దరాజయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు కాశబోయిన రమేష్, సమ్మయ్య, ఇట్టబోయిన రమేష్, పోశయ్య, కనకయ్య, గౌడ సంఘం నాయకులు బండారి కనకయ్య, బండి సత్తయ్య, అఖిల్‌రజక సంఘం అధ్యక్షులు, జంగపల్లి బాలయ్య, పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ-మిరుదొడ్డి

అనంతరెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ మాధవరెడ్డి సహకారంతో మండల పరిధిలోని అల్వాల ప్రాథమిక పాఠశాలలో వైస్ ఎంపీపీ పోలీసు రాజులు విద్యార్థులకు శుక్రవారం నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఐదవ తరగతిలో అత్యుత్తమ విద్యార్థులుగా ఎంపికైన కె.ప్రణవితకు రూ.2,500 ఆయేషా నాజూకు రూ.1500 నగదు పురస్కారం అందజేశారు. వైస్ ఎంపీపీ పోలీసు రాజులు మాట్లాడుతూ అత్యుత్తమ విద్యను అందించడానికి తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వచ్చిన అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి అహ్మద్, తాజా మాజీ సర్పంచ్ ఎనగంటి కిష్టయ్య, మాజీ ఉప సర్పంచ్ దిలీప్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాస్ రెడ్డి, టీచర్లు నగేష్, అనసూయ, అనిత, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఫ్రీగా రావడం లేదు



నవతెలంగాణ-మిరుదొడ్డి

అధికారుల తప్పిదం వల్ల గృహ జ్యోతి పథకం వర్తించక, విద్యుత్ బిల్లు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొందని బాధితులు వాపోతున్నారు. ధర్మారం గ్రామానికి చెందిన సుంకరి శ్రీనివాస్ ప్రజా పాలనలో గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఆపరేటర్ల పొరపాటు వల్ల గృహ జ్యోతి పథకానికి తాను అర్హుడిని కాలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల వద్దకు వెళ్లి ప్రశ్నించగా ఎన్నికల కోడ్ ఉన్నందున కొద్ది రోజుల సమయం పడుతుందని తెలపడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ ముగిసినప్పటికీ గృహజ్యోతి పథకం తనకు వర్తింపు కావడం లేదని బాధితుడు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అర్హులైన తమకు గృహ జ్యోతి పథకం వర్తించేలా చూడాలని వేడుకున్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అర్హులకు అందేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు.

జీలుగా పచ్చిరొట్ట సాగు బహుబాగు



నవతెలంగాణ-అక్కన్నపేట

పంట పొలాల్లో రైతులు జీలుగా పచ్చిరొట్ట విత్తనాలను సాగు చేస్తే నేల సారవంతం అవుతుందని ఏఈవో శ్రీలత అన్నారు. శుక్రవారం గౌరవెల్లి గ్రామంలో రైతు మజ్జిక మొగిలి పంట పొలంలో పచ్చిరొట్ట సాగును పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. పచ్చిరొట్ట సాగు చేయడం వల్ల నేల సారవంతం అవ్వడమే కాకుండా పంటలు కూడా ఏపుగా పెరుగుతాయని తెలిపారు. కాబట్టి రైతులు తప్పనిసరిగా పచ్చిరొట్ట సాగును పంట పొలాల్లో వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రదీప్, పెద్దపాటి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాలు వేయడంలో అధికారుల నిర్లక్ష్యం

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్ గ్రామంలో వీధి దీపాలు వేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని. బహుజన మండల నాయకుడు పాకాల ఇసాక్ ఆరోపించారు. గ్రామంలో కొన్ని వాడల్లో వీధి దీపాలు లేక వీధులన్నీ అంధకారంగా మారాయని.పంచాయతీ కార్యదర్శి, కారోబార్లకు వీధి దీపాలు వేయాలని ఎన్నిసార్లు విన్నవించినా వారు పట్టించుకోవడంలేదని ఆయన తెలిపారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు పట్టించుకోని గ్రామంలో వీధి దీపాలు వేయించాలని ఆయన కోరారు.

అక్రమ మట్టి తవ్వకాలపై కఠిన చర్యలు



- ఏఈ నర్సింహులు

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలంలో ఉన్న చెరువులలో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఏఈ నర్సింహులు, ఆర్ఐ రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. చేర్యాల మండలం నాగపురి గ్రామ రెవెన్యూ పరిధిలోని నల్ల పోచమ్మ చెరువు నుంచి కొందరు ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా చెరువు మట్టిని తరలించడం జరుగుతుందని ఎంపీపీ కరుణాకర్ దృష్టికి రావడంతో శుక్రవారం ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల దృష్టికి ఎంపీపీ తీసుకెళ్లి వారితో కలిసి నల్ల పోచమ్మ చెరువును పరిశీలించారు. ఎంపీపీ మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా ప్రైవేట్ వ్యక్తులు వ్యాపారాల కోసం చెరువులో మట్టి తీయడం పట్ల చర్యలు తీసుకోవాలని కోరారు. విచారణ జరిపి అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఏఈ అన్నారు. గ్రామస్థులు ప్రజ్ఞాపురం నరసింహులు, సందీప్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సమస్యలపై పోరాటం

ముదిరాజ్ నూతన కమిటీ ఎన్నిక

నూతన కమిటీ సభ్యులను సన్మానం



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

ముదిరాజ్ కులస్తులకు రావలసిన హక్కుల కోసం, వాటా కోసం భవిష్యత్తులో నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని సిద్దిపేటలోని రామ్ నగర్ ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షులు తోట్ల పర్శరాములు అన్నారు. శుక్రవారం రామ్ నగర్ ముదిరాజ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తోట్ల పర్శ రాములు ఉపాధ్యక్షులుగా కృష్ణ, కార్తీక్, పరశురాములు, లింగం, నరేష్, ప్రధాన కార్యదర్శిలుగా నవీన్, మహేష్, యాదగిరి, రాజు, కార్యదర్శులుగా మహేష్, ప్రశాంత్, కోశాధికారిగా వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా శేఖర్ లతోపాటు గౌరవ అధ్యక్షులుగా బర్ల మల్లికార్జున్, బందారం రాజు, మండల చంద్రయ్య, రంగయ్య, శ్రీశైలం, లింగం, రాములులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పర్శరాములు మాట్లాడుతూ భవిష్యత్తులో ముదిరాజ్ సంఘం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. అంతకుముందు నాసార్ పుర ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షులు బైరి యాదగిరి మరియు పర్శ రాములులను కుల సంఘం నాయకులు సన్మానించారు.

ఘనంగా యోగ దశాబ్ది దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

సందేశాత్మకం దశాబ్ది యోగ దినోత్సవం యోగా ఫర్ సెల్ఫ్ యోగ ఫర్ సొసైటీ సంకల్ప నినాదంతో శుక్రవారం సిద్దిపేట ప్రభుత్వ బాలికొన్నత పాఠశాల స్టేడియంలో జరిగిన దశాబ్ది యోగ దినోత్సవ వేడుకలు నేత్ర పర్వంగా జరిగాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆయుష్ విభాగం, భారతీయ స్వాభిమాన్ ట్రస్ట్ , జిల్లా యోగాసనాన స్పోర్ట్స్ అసోసియేషన్, వ్యాసమహర్షి యోగ సొసైటీల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. తెలంగాణ రాష్ట్ర యోగ అధ్యయన పరిషత్ సభ్యులు , తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ యోగ గురువు తోట సతీష్ ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతున్న ప్రోటోకాల్ సామూహిక యోగాను విద్యార్థులు, మహిళలు, యోగ సాధకులు, అతిధులచే చేయించారు. మహిళలు, విద్యార్థులు ప్రదర్శించిన ఆర్టిస్టిక్ యోగ విన్యాసాలు చప్పట్లను కురిపించాయి. యోగ , ప్రాణాయామం, ధ్యానం మొదలగు అంశాలతో జరిగిన సామూహిక సాధన , వేడుక యోగ ప్రాధాన్యతను, సందేశాన్ని చాటి చెప్పింది. ఎక్కడ యోగ ఉంటుందో అక్కడ సర్వతో వికాసం ఉంటుందని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ అన్నారు. ఆరోగ్య జిల్లా లక్ష్యంగా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా పాఠశాలల్లో యోగ విద్యను భాగం చేయాలని కోరారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ మాట్లాడుతూ విద్యార్థులతో పరీక్షల గురించి ,మార్కుల గురించి మాట్లాడడం కాకుండా ఆరోగ్యం గురించి కూడా మాట్లాడాలని సూచించారు. దృఢమైన మనసు, శరీరం ఉన్నచోటనే విద్య వర్ధిల్లుతుందని చెప్పారు. యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఎన్ని సంపదలు ఉన్న ఆరోగ్యం లేకుంటే బతుకు సున్నా అవుతుందని హెచ్చరించారు. జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్ సమన్వయ కర్తగా వ్యవహరించారు. దాదాపు 600 మంది సామూహిక యోగ సాధన చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాస మహర్షి యోగ సొసైటీ చైర్మన్ డాక్టర్ అరవింద్ , అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి , ఆయుష్ మెడికల్ ఆఫీసర్ ఉమాదేవి , మున్సిపల్ కౌన్సిలర్ పూర్ణిమ ఎల్లం యాదవ్ , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ కాశీనాథ్ , ప్రైవేట్ పాఠశాలల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, భారత స్వాభిమాని ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రాములు, ప్రతినిధులు ,పతంజలి యోగాసమితి చీఫ్ పాట్రన్ అయిత అంజయ్య , అధ్యక్షులు సురేష్, మంకాల నవీన్ , కల్లేపల్లి శ్రీనివాస్ , ఇర్కోడ్ నాగరాజు , శివ శ్రీనివాస్ , గంగాపురం శ్రీనివాస్ , మనోహర్, యోగశిక్షకులు తోట సంధ్యా , యుటిఎంఏ రాష్ట్ర అధ్యక్షురాలు విజయ ,తపస్ నేత జనార్దన్ , ఆయుష్ వైద్యులు డాక్టర్ రజిని, అజీమ్ అహ్మద్, సిబ్బంది రమేష్ , మోహన్ , జ్యోతి, వెంకటేశ్వర్లు, స్వామి, వాసవి క్లబ్ గంప కృష్ణ , ప్రసాద్, వాసవి వనిత క్లబ్ మరియాల వనిత వీరేశం , ఎస్ జి ఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్, ఫిజికల్ డైరెక్టర్ సుజాత, బసవ రాజ్ కుమార్, రాజమల్లు , శారద, వనజ , పూజ ,మనీషా, సింధూరి, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-కొండపాక





సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు యోగా ప్రక్రియ ఎంతో దోహదం చేస్తుందని, తద్వారా మానసిక ఉల్లాసం, ప్రశాంతమైన జీవితం కలుగుతుందని ప్రముఖ యోగా శిక్షకులు వేణుగోపాల్, మాధవి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా శుక్రవారం కొండపాకలో ఉన్న శ్రీ సత్యసాయి ప్రశాంతి నికేతనం కళాశాల ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అనురాధ పర్యవేక్షణలో కళాశాల విద్యార్థులు వివిధ ప్రక్రియలకు చెందిన యోగాసనాలు వేశారు. యోగాసన ప్రక్రియలతో పాటు చలన ప్రక్రియలు, ప్రాణ యామం, ధ్యానం చేయించి వాటి ఆవశ్యకతను తెలిపారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన యోగా శిక్షకులు వేణుగోపాల్, మాధవిలు మాట్లాడుతూ ఏదో ఒక రోజు చేసి విడిచి పెట్టే ప్రక్రియ కాదని, నిరంతరం చేయాల్సిన సాధన అని పేర్కొన్నారు. అలా చేస్తేనే ఆశాజనక ఫలితాలు వస్తాయని, సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని అన్నారు. జూన్ 21 అత్యధిక సుదీర్ఘమైన రోజు అని, అందుకే ఈ రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా గుర్తించి ఏటా వేడుకగా నిర్వహిస్తున్నారని వివరించారు. రోజువారి జీవన విధానంలో యోగా ఒక భాగం కావాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. కళాశాల కార్యదర్శి మహభాష్యం శంకర్ రావు మాట్లాడుతూ యోగాతో పొందే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్య గురించి అవగాహన పెంచడం ఈ రోజు లక్ష్యమన్నారు. యోగా అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదు, శ్వాస వ్యాయామాలు కూడా ఉంటాయి, ఇది ఒత్తిడి, ఆందోళన, నిరాశను తగ్గించడానికి యోగా ఉపయోగపడుతుందన్నారు.. యోగా డే సందర్భంగా యోగా శిక్షకులు వేణుగోపాల్, మాధవి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అనురాధలను కళాశాల సెక్రటరీ ఎం.శంకర్, డిప్యూటీ చైర్ పర్సన్‌లు జయశ్రీ, మానస, అకౌంటెంట్ శ్రీనివాసరావులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంటెర్న్స్, విద్యార్థులు పాల్గొన్నారు. యోగా డే సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో విద్యా సంస్థల్లో యోగాసన కార్యక్రమాలు నిర్వహించారు. కొండపాక ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సూర్య నమస్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంచాల అనసూయ కనకరాములు, ప్రిన్సిపాల్ ఇందిరా దేవి ప్రోగ్రామ్ ఆఫీసర్ అమరేందర్ రెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్







నవతెలంగాణ-మిరు దొడ్డి

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, సూకురి లింగంలు అన్నారు. మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ తొలి, మలి ఉద్యమంలో పాల్గొని రాష్ట్ర ఏర్పాటుకు ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై గళమెత్తిన గొప్ప మహనీయుడని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు కోసం కృషిచేసి, రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆయన లేకపోవడం బాధాకరమన్నారు. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడుచుకొని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, బిఆర్ఎస్ నాయకులు లింగం, బైరయ్య, రాధాకృష్ణ, మల్లయ్య పలురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా జయ శంకర్ విగ్రహానికి మున్సిపల్ కౌన్సిలర్ లు, బీఆర్ఎస్ నాయకులు పూల మాల వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్, వర్ధంతిని దూల్మిట్ట మండల కేంద్రంలో మాజీ జెడ్పిటీసీ నాచగోని పద్మ వెంకట్ గౌడ్, చేర్యాల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ భావండ్లపల్లి కృష్ణల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోతరాజు మధు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డ్రై డే నిర్వహించిన అధికారులు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెకండ్ వార్డులో గజ్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ బి శ్రీనివాస్ కుమార్ పర్యటించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో కౌన్సిలర్ బాలమణి శ్రీనివాసరెడ్డితో కలిసి పర్యటించారు. వచ్చేది వర్షాకాలం ఇంటిని ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని దోమల నివారణకై మురికి కాలువలో స్ప్రే చేయడం జరిగిందన్నారు. డ్రైడే -ఫ్రైడే సందర్భంగా మహతి స్కూల్ పరిసరాలలో మురుకునీటి గుంటలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. దోమల నివారణకై దోమతెరలు. దోమల వల్ల అనేక రకములైన చికెన్ గునియా డెంగ్యూ మలేరియా ఫైలేరియా వంటి వ్యాధులు వర్షాకాలంలో ఎక్కువగా సంక్రమిస్తాయని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని సెకండ్ వార్డు కౌన్సిలర్ బాలమణి మాట్లాడుతూ మనం ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో ఇంటి పరిసరాలు కూడా అదే విధంగా శుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాలంలో మురుగు నీటి గుంటలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎక్కువగా వాంతులు విరేచనాలు అయినప్పుడు వెంటనే డాక్టర్ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి. వాసుదేవ్ హెల్త్ అసిస్టెంట్ డి .రమేష్ ఫీల్డ్ వర్కర్, ఆశ మంజుల స్వప్న రెండో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

లూజ్ వైర్లతో నిత్యం మంటలు

- కాలిపోతున్న టీవీలు, ఫ్యాన్ లు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట వివేకానంద చౌరస్తా వద్ద విద్యుత్తు స్తంభాలకు అమర్చిన కరెంట్ వైర్లు వదులుగా ఉండటంతో వాహనాలు వెళ్లే క్రమంలో తగిలి మంటలు వ్యాపిస్తున్నాయి. విద్యుత్తు స్తంభం ఎత్తు తక్కువగా ఉండటంతో వాహనాలు వెళ్లే క్రమంలో తగిలి కరెంట్ సరఫరా ఒక్కోసారి నిలిచి పోతుంది. .స్లాబ్ ఎత్తు ఎక్కువగా ఉండటంతో వాహనాలు వెళ్లే క్రమంలో వైర్లు తగిలి మంటలు వ్యాపిస్తున్నాయి.ఒకే విద్యుత్తు స్తంభానికి ట్రాన్స్పర్‌కు వచ్చే కరెంట్‌తో పాటు గృహాలకు సరఫరా వైర్లను అమర్చారని కాలనీ వాసులు అంటున్నారు.కొత్తగా విద్యుత్తు స్తంభాలు వేసేటప్పుడు చూసుకోకపోవడంతో తరుచూ కరెంట్ సరఫరా నిలిచిపోతుంది. రాత్రి సమయాల్లో రోడ్డుపై వెళ్లే వాహనాలకు వైర్లు తగిలితే ఉదయం వరకు కరెంట్ సరఫరా నిలిచిపోతుందని వివేకానంద చౌరస్తా కాలనీ వాసులు పేర్కొన్నారు.దగ్గరలోనే పెట్రోల్ బంక్ ఉండటంతో ఎప్పుడూ ఏ ప్రమాదం జరుగుతుందోనని పరిసర ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తంచేశారు.వాహనాలకు వైర్లు తగిలే క్రమంలో ఇంట్లో ఉన్న టీవీలు, ఫ్యాన్ లు తదితర కరెంట్ సామాగ్రి కాలిపోతున్నాయని కాలనీ వాసులు చెప్పారు. ఈ ప్రమాదం ఉందని సంబంధిత అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదని స్పష్టం చేశారు.

స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు 25న ఎంపికలు

నవతెలంగాణ-చేర్యాల

స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతిలో బాల బాలికల ప్రవేశం కొరకు ఈ నెల 25 న ఉదయం 9 గంటలకు చేర్యాల మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం పరిధిలో గల క్రికెట్ గ్రౌండ్‌లో మండల స్థాయి ఎంపికలు ఉంటుందని ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్ 4 వ తరగతి ప్రవేశాలలో పాల్గొనే విద్యార్థులు మాత్రమే ప్రవేశాలలో పాల్గొనడానికి అర్హులని తెలిపారు. సెలెక్షన్స్ కొరకు తొమ్మిది రకాల అంశాలలో బ్యాటరీ టెస్ట్ జరుగుతుందని 3.30 మీటర్లు ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బోర్డ్ జంప్,800 మీ రన్,6 ,10 మీటర్లు షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ తోపాటు చివరగా మెడికల్ టెస్ట్ ఉంటుందని తెలిపారు. ఈవెంట్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 10 మంది బాలురను,10 మంది బాలికలను ఈ నెల 29 న సిద్దిపేట జిల్లా స్థాయి ఎంపికలు ఉంటాయని జిల్లాస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచిన 20 మంది బాల బాలికలను జులై నెల 9 న రాష్ట్రస్థాయిలో జరిగే సెలెక్షన్స్ కొరకు పంపడం జరుగుతుందన్నారు. సెలక్షన్స్ కొరకు ఏవైనా సందేహాలు ఉంటే బాలికల పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పి.రామేశ్వర్ రెడ్డి 9494876376, 9951569191నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ రజిత



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణ ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎ.రజిత అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆరో వార్డులో డ్రై డే నిర్వహించారు. ఎల్లమ్మ టెంపుల్ పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య సిబ్బందితో నిల్వ ఉన్న వాటర్ లో స్ప్రే, బ్లీచింగ్ చల్లడం, టైర్లలో నిల్వ ఉన్న వాటర్ ను తొలగించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ అనిత రెడ్డి కమిషనర్ మల్లికార్జున్ వార్డ్ కౌన్సిలర్ పున్న లావణ్య సది, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, వార్డ్ ఆఫీసర్ జలెందర్, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్ , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 22 జూన్ 2024 | www.navatelangana.com

మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్‌లో ఈనెల 24న నిర్వహించే మెగా జాబు మేళ పోస్టర్ ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవిష్కరించారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీనవెని రాకేష్ యాదవ్, నియోజకవర్గ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు సనత్ రెడ్డి మాట్లాడుతూ 24న తిరుమల గార్డెన్‌లో హుస్నాబాద్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని గ్రామాల యువతి యువకులు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 60 పై రకాల కంపెనీలు పాల్గొంటాయని 5వేలపై ఉద్యోగాల నియామకానికి సంబంధించి ఇంటర్వ్యూలు ఉంటాయని పేర్కొన్నారు. స్థాయిని బట్టి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల, యువకుల సమ స్యలు తెల్సిన నాయకుడు కాబట్టి నియోజకవర్గంలోని యువత నిరుద్యోగులుగా ఉండద్దని ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చెన్నవేణి విద్యా సాగర్, మండల అధ్యక్షుడు పోచవేణి శ్రీశైలం, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంతాల శివారెడ్డి ,యువజన కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ ,బండెల హరీష్, అసెంబ్లీ జనరల్ సెక్రటరీలు మ్యాదరవేణి శ్రీకాంత్, పోగుల కుమార్, ముడికే ప్రశాంత్, పట్టణ ఉపాధ్యక్షులు నగేష్, మండల ఉపాధ్యక్షుడు కమలహాసన్, మండల ప్రధాన కార్యదర్శి గణేష్, గట్టు సాయి కృష్ణ, పున్న రంజిత్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి సిద్దిపేట జిల్లా విద్యార్థులు

నవ తెలంగాణ - సిద్దిపేట





సిద్దిపేట జిల్లా నుంచి 2022 - 23 నకు జాతీయ స్థాయికి రెండు ప్రాజెక్టులు ఇన్స్పైర్ మనకు కు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన జెడ్పిహెచ్ఎస్ రాఘవపూర్ విద్యార్థి మారోజు బాలాజీ చారి, ప్రధాన ఉపాధ్యాయులకు, గైడ్ టీచర్ కు మరియు విద్యావర్ధిని ఇంగ్లీష్ మీడియం స్కూల్ సిద్దిపేట విద్యార్థి నర్మెట్ట కీర్తనకి, గైడ్ టీచర్, ప్రిన్సిపాల్‌కి జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కల్లెపల్లి శ్రీనివాస్ అభినందనలు తెలిపారు

అంగడికిష్టాపూర్‌ల పారిశుధ్య పనులు



నవతెలంగాణ-మర్కుక్

స్పందన

మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో ప్రత్యేక అధికారుల పాలనలో పడకేసిన పారిశుధ్యం అనే శీర్షికతో నవతెలంగాణ దినపత్రికలో శుక్రవారం ప్రచురించిన వార్త అదికారులను కదిలారు. దీంతో గ్రామ పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శికి సంబంధిత శాఖ ఆదికారులు మోమో జారిచేశారు. గ్రామంలో నిరుపయోగంగా చెత్తతో మూలన పడేసిన ఉన్న ట్రాక్టరు డంపు యార్డ్‌లో చెత్తను పడేసి, మరమ్మత్తు కోసం ట్రాక్టరు పంపించారు. గ్రామంలో మురికాలువలను, రోడ్లను శుభ్రం చేశారు.

బాధితునికి ఎల్‌ఓసి అందించిన శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

ప్రమాదంలో గాయపడిన బాధితునికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీని వాస్ రెడ్డి ఎల్‌ఓసి అందించారు. శుక్రవారం మండలంలోని కాన్గల్ గ్రామానికి చెందిన మాధవరెడ్డిగారి మహిపాల్ రెడ్డి కి రూ. 2.10 లక్షల ఎల్‌ఓసి చెక్కును పంపిణీ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

పేద కుటుంబాలకు బియ్యం పంపిణీ



నవ తెలంగాణ -మిరుదొడ్డి

మిరుదొడ్డి మండల పరిధిలోని పెద్ద చేప్యాల గ్రావ ంలో ఇటివల అనారోగ్యంతో కర్రే లింగవ్వ మృతి చెందిన విషయం తెలుసుకొని మీరుదొడ్డి యం పి పి గజ్జెల సా యిలు ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దెల రాజేశం ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేశారు.అదే గ్రామంలో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న గజ్జెల బాలరాజు కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేసి , ఇరువురి కుటుంబాల పరామర్శించి వారికి మనోధైర్యాన్ని అందించారు.ఈ సందర్భంగా గజ్జెల సాయిలు మాట్లాడుతూ పేదరికంలో ఉన్నటువంటి ఈ కుటుంబాలకు ఆసరాగా ఉంటూ ప్రభుత్వం నుండి రావాల్సిన సంక్షేమ పథకాలను ఈ కుటుంబానికి అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం, భూపాల్ అందె ప్రవీణ్ ,రాజిరెడ్డి, పల్లెటూరి ప్రసాద్,అమర్ పాల్గొన్నారు

మండల స్థాయి క్రీడాకారుల ఎంపికలు




నవ తెలంగాణ- రాయపోల్/దౌల్తాబాద్

క్రీడా పాఠశాలలో విద్యార్థుల ఎంపిక కొరకు మండల స్థాయి క్రీడా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ నర్సమ్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్ హకింపేట్ క్రీడా పాఠశాలలో ఎంపిక కొరకు ఈ నెల 25వ తేదీన మూడంచల ఎంపికలో భాగంగా రాయపోల్ మండలంలోని విద్యార్థులు 01.09.2015 నుండి 30.08.2016 మధ్య జన్మించి నాలుగవ తరగతి చదువుతున్న 9 సంవత్సరాల వయసు గల వారు క్రీడాకారులు బోనఫైడ్, మూడు పాస్ ఫోటోలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ నందు ఉదయం 10:00 గంటలకు హాజరు కావాల్సిందిగా ఆమె తెలిపారు. రాయపోల్ మండలంలో ఎంపికైన విద్యార్థులను జిల్లా స్థాయిలో జరిగే పరీక్షలకు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు.

పోచారం పార్టీని వీడడం సరికాదు

కార్యకర్తలు అధైర్య పడవద్దు - జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి



నవ తెలంగాణ- దుబ్బాక

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్నాళ్ళు పదవులు అనుభవించిన మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి నేడు పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ ను వీడడం సరికాదని,ఇది ముమ్మాటికి ద్రోహం చేయడమేనని దుబ్బాక జెడ్పీటీసీ సభ్యుడు కడతాల రవీందర్ రెడ్డి విమర్శిం చారు .ఎవరెన్ని కుట్రలు చేసినా కార్యకర్తలు అధైర్య పడవద్దన్నారు.శుక్రవారం దుబ్బాకలో మీడియాతో ఆయన మాట్లాడారు.బీఆర్ఎస్ పార్టీ ఇలాంటి ఒడిదొడుకులను ఎన్నో ఎదుర్కుందని గుర్తు చేశారు.అన్నింటికీ తట్టుకొని నిలబడి పోరాడిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడాలన్నారు.త్వరలోనే బీఆర్ఎస్ కు మంచి రోజులు వస్తాయని కార్యకర్తలు ధైర్యాన్ని వీడొద్దని విజ్ఞప్తి చేశారు.

ఎంపీపీ స్కూల్ హెచ్ఎం ను సస్పెండ్ చేయాలి

జిల్లా కలెక్టర్ మను చౌదరికి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ వినతి



నవ తెలంగాణ - సిద్దిపేట

పాఠశాల నిధులను దుర్వినియోగం చేసిన హనుమాన్ నగర్ ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ అధికారులను కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోసం, పాఠశాల అభివృద్ధి కోసం వచ్చిన నిధులను పాఠశాల హెడ్మాస్టర్ దుర్వినియోగం చేశారని, ఎంఈఓ కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చిన ఆయన పట్టించుకోలేదని, హెచ్ఎం భర్త పాఠశాలకు వెళ్లిన ఎస్ఎఫ్ఐ నాయకులను, పాఠశాల ఉపాధ్యాయులను, అక్కడికి వచ్చిన తల్లిదండ్రులపై ఇష్టా రీతిగా మాట్లాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు గ్యార వంశీ, రమేష్, రాకేష్ పాల్గొన్నారు.

పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌దే

-యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రవీన్



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో అధికారం చేపట్టిన అనంతరమే మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ అమలుకు శ్రీకారం చుట్టిన ఘనత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మంకాలి ప్రవీన్ శుక్రవారం తెలిపారు.పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ శ్రేణులు చేసిన ఆరోపణలను ప్రవీన్ ఖండించారు.గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంలో వైద్యం సహాయం రూ.10 లక్షల పెంపుదల,రూ.500 గ్యాస్ సిలిండర్, విద్యార్థులకు ఉచిత పాఠ్య,నోట్ పుస్తకాలు,ఏకరూప దుస్తులు,అమ్మ ఆదర్శ కమిటీలతో పాఠశాల మరమ్మత్తు పనులు అమలు చేస్తూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రవీన్ బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ హమీ ఇస్తే అమలు చేయడమే ప్రధాన లక్ష్యమని ప్రవీన్ తెలిపారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్ష



నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్

సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం విద్యాశాఖ, ఇంజినీరింగ్ అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాల పనులపైన మండలాల వారిగా జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు జిల్లాలో 814 పాఠశాలలకు కాను ఇప్పటివరకు 465 పాఠశాలల పనులు పూర్తి చేసినందుకు గాను 16 కోట్ల రూపాయలు మంజూరు చేసాం. ఇంకను 349 పాఠశాలల్లో చేపడుతున్న పనులు సైతం యుద్ధ ప్రతిపాదన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు పనులు పూర్తికాగానే ఎస్టిమేట్ జనరేట్ చేయాలని తెలిపారు. పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంకనూ పాఠశాలలో పనులు మొదలుకాని పాఠశాలలను విసిట్ చేసి పనులు మొదలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీర్ విభాగ ఈఈ లకు తెలిపారు. ఈ నెలాఖరులోగా పాఠశాలల్లో చేపట్టిన పనులు పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. అలాగే కేజీబీవీ, మాడల్ స్కూల్ లలో సైతం ఈ పథకంలో కావలసిన పనులను చేపట్టాలని విద్యా శాఖ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరల్ అధికారి రామస్వామి, ఇంజనీరింగ్ విభాగాలు ఆర్ అండ్ డబ్లు, పంచాయతీరాజ్, ఈడబ్లుఐడిసి ఈఈ, డిఈ, ఎఈ లు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు









నవ తెలంగాణ- గజ్వేల్: యోగా అనేది ఒక గొప్ప సాధనమని, 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్య నమస్కారం చేస్తున్న యోగా చిత్రాన్ని 10వేల ఐదు రూపాయల నాణాలను ఉపయోగించి 10అడుగుల పొడవుతో రెండు రోజులు శ్రమించి అత్య అద్భుతంగా రూపొందించి. శుక్రవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం వలన శరీరానికి, మనస్సుకు మానసిక ప్రశాంతత చేకూరుతుందని, చక్కని ఆరోగ్యం కోసం నిర్వహించే అతి పెద్ద ప్రజా ఉద్యమంలో యోగారోజు ఒకటన్నారు. తనువు, మనస్సు, ఆత్మను ఏకం చేసే ఒక సాధనమే యోగ అన్నారు.

నవతెలంగాణ-చేర్యాల: అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని పంచతంత్ర పాఠశాల ఆవరణలో యోగా మాస్టర్ బునాద్రి కిషన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్ బునాద్రి కిషన్ మాట్లాడుతూ యోగా చేయడం వల్ల కలిగే లాభాల గూర్చి విద్యార్థులకు వివరించారు. శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఉండేందుకు యోగా చేస్తే చాలా మంచిదని తెలిపారు. ప్రతిరోజు యోగా చేయడం అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దొంతగోని శ్యామల, ఉపాధ్యాయురాలు స్నేహ, ఫరీద్, కీర్తన, సంధ్య, రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం అని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ శ్రీమతి బి. ప్రియాంక అన్నారు. గజ్వేల్ కోర్ట్ ఆవరణంలో శుక్రవారం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచీకరణ కారణంగా జీవనశైలి మారుతున్న నేపథ్యంలో శారీరక మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు యోగా ఓ అద్భుతమైన సాధనం ప్రతి ఒక్కరం యోగాను మన దైనందిన జీవితంలో భాగంగా మార్చుకుని ఆనందంగా ఉండాలని కోరారు. యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని, మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి, వారిని నిరాశ, నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి యోగ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమం అనంతరం నెహ్రూ యువకేంద్ర, సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ను ప్రముఖుల చేతులమీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాండరి మరియు న్యాయవాదులు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు యోగ సంస్థ ప్రతినిధులు డాక్టర్ నరేష్ బాబు, శ్రీప్రసన్న, కోర్ట్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మండల్ లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహా చారి, యామిని, యోగ ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- దుబ్బాక:: ప్రతిరోజు అరగంట యోగా,ప్రాణాయామానికి కేటాయించాలని,యోగాతో ఆరోగ్యకరమైన జీవితాన్ని సొంతం చేసుకోవచ్చని జూనియర్ సివిల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వేముగంటి తరణి తెలిపారు. ప్రేమమ్ తప్పకుండా యోగా చేస్తే అనారోగ్య సమస్యలు తలెత్తవన్నారు.శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు కం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఆవరణలో ఎస్ఎస్ వై యోగా గురువు దయాకర్ జీ శిక్షణలో న్యాయమూర్తి తరణి యోగాసనాలు వేశారు.అనంతరం వారు మాట్లాడుతూ యోగాను నిత్యకృత్యం చేసుకోవాలని కోరారు.ఎంత పని ఒత్తిడిలో ఉన్నా మన ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక,మిరుదొడ్డి ఎస్ఐ లు వీ.గంగరాజ,పర్శరాములు సీనియర్ న్యాయవాది బాబురావు,న్యాయవాదులు రామకృష్ణ ప్రభు,కోర్టు సూపరిండెంట్ సుధాకర్,సిబ్బంది పాల్గొన్నారు.

నవ తెలంగాణ- మిరుదొడ్డి : మిరుదొడ్డి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రిన్సిపల్ భారతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు విద్యార్థులు యోగాసనాలు వేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు యోగ దోహదపడుతుందని అన్నారు. అనంతరం యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్: యోగా దినోత్సవం పురస్కరించుకొని రోటరి క్లబ్ ఆఫ్ గజ్వేల్ సెంట్రల్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరి అధ్యక్షులు చెన్ రాజ్ పాండరి పాల్గొని మాట్లాడుతూ యోగ నిత్యజీవితంలో భాగమైనప్పుడు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగ ధ్యానం విద్యార్థులు అలవర్చుకుంటే మానసికంగా, శారీరకంగా దృడంగా ముందుకు పోగలుతారన్నారు. జీవితంలో సంపూర్ణ ఆరోగ్యానికి యోగ శ్రీరామరక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ కృష్ణ పాల్గొని విద్యార్థులకు ప్రాణాయామం , యోగ చేసి, వాటిపై అభ్యాసనం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు, తదితరులున్నారు.

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

యోగ తో మానసిక ఉల్లాసం కలుగుతుందని ప్రిన్సిపల్ సామలేటి బుచ్చిబాబు అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల ఇర్కోడ్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ







దేశంలో పుట్టి భారతదేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా యోగాను పరిచయం చేసిందని అన్నారు. ప్రతిరోజు నిత్యజీవితంలో యోగ భాగం కావాలని సూచించారు. ఇర్కోడ్ విద్యార్థులు గత సంవత్సరం గోవాలో జరిగిన జాతీయస్థాయి కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు యోగా ఆసనాలు ప్రదర్శించారు. విద్యార్థులకు ప్రశంస పత్రాలు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం ప్రతినిధి కిరణ్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ భాస్కర్ , బేటి బచావో బేటి పడావో ప్రతినిధులు వాసవి, లావణ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టాయిలెట్స్, బాత్రూమ్స్ ,అంగన్వాడి కేంద్రం, వాటర్ ప్లాంట్ ,ప్రారంభోత్సవం

- కోకాకోలా నేషనల్ మేనేజర్ శ్వేతపునీత్



నవతెలంగాణ -ములుగు

ములుగు మండలం బండ తిమ్మాపూర్ కొత్తూరు గ్రామాలలో కొక కోలా కంపెనీ సహకారంతో ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు టాయిలెట్స్, బాత్రూమ్స్,అంగన్వాడి కేంద్రం ,వాటర్ ప్లాంట్, కోకో కోల నేషనల్ మేనేజర్ శ్వేతా పునీత్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ హైజిన్ ఫాస్ట్ ప్రోగ్రాం లో భాగంగా బండ తిమ్మాపూర్ కొత్తూరు గ్రామాల విద్యార్థులకు బాత్రూమ్స్ టాయిలెట్స్ అంగన్వాడి కేంద్రం వాటర్ ప్లాంట్ లను నిర్మించి ప్రారంభోత్సవం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.విద్యార్థులకు ఏమైనా ఇబ్బంది ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు.మా కోక కోలా కంపెనీ ద్వారా సేవ చేయడమే లక్ష్యామని అన్నారు ఈ కార్య క్రమంలో శ్యాంప్రసాద్, స్పెషల్ ఆఫీసర్ నర్సింగరావు, ఫోరం గణేష్ యాదవ్, సెక్రెటరీ రహీం బాబా తో పాటు పాల్గొన్నారు

రీజియన్ చైర్మన్‌గా లయన్ గోలి సంతోష్ గుప్త ఎన్నిక



నవ తెలంగాణ- గజ్వేల్

2024 -25 లయన్ స్టిక్ ఇయర్ సిద్దిపేట జిల్లా రీజియన్ చైర్మన్ గా కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం గజ్వేల్‌లో గోలి సంతోష్ గుప్త మాట్లాడుతూ ఇటీవల హైదారాబాద్‌లో నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆత్మీయ సమ్మేళనంలో నా మీద నమ్మకం తో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్‌గా పదవి రావడానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు అన్నారు. తన ఎన్నికకు సహకరించిన లయన్స్ క్లబ్ 320డీ డిస్ట్రిక్ట్ గవర్నర్ నగేష్ పంపాటి, లయన్స్ క్లబ్ ఫస్ట్ గవర్నర్ అమర్నాథ్ ,పెద్దలు లయన్ రామ్ ఫనిధర్ రావు ,లయన్ ఉప్పల మెట్టయ్య ,లయన్ పరమేశ్వర చారి, లయన్ రాధాకృష్ణ ,లయన్స్ మిత్రులకు అందరికి ధన్యవాదాలు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ సేవలో నా వంతు సేవ చేస్తానని, గజ్వేల్ లో లయన్స్ భవన్ కోసం కృషి చేస్తానని, జూలై రెండవ వారంలో ప్రజ్ఞాపూర్ లోని భువనగిరి వెల్లె చౌరస్తాలో బస్సు ప్రయాణికుల కోసం నిర్మించిన బస్సు షెల్టర్ ను ప్రారంభిస్తున్నామని , సేవకు ప్రతి రూపం లయన్స్ క్లబ్ అని అన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే గజ్వేల్ అభివృద్ధి

- రైతు రుణమాఫీ చేసి తీరుతాం..

నవతెలంగాణ -గజ్వేల్

ప్రజలు తిరస్కరించి ఓడించిన బీఆర్ఎస్ నేతల పదవి వ్యామోహం, అహంకారం తగ్గలేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ నేతల పై ఘాటుగా విమర్శించారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కోట్ల రూపాయలతో గజ్వేల్ పట్టణంలో అభివృద్ధి చేసినామని గొప్పలు చెప్పడం తప్ప ఎక్కడ పనులు పూర్తి చేయకుండా అసంపూర్తి నిర్మాణాలు ఉన్నాయని గత పాలనలో కమిషన్ ఇస్తే తప్ప నిధులు కేటాయించని బీఆర్ఎస్ , కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని ఆమె అన్నారు. గజ్వేల్ నుంచి ప్రాతినిధ్యం వహించిన కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్నా బస్టాండ్ నిర్మాణం పూర్తి చేయలేకపోయారని ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. గజ్వేల్‌లో కొందరు బీఆర్ఎస్ నేతలు తమ ఉనికిని కాపాడుకోవడం కోసం మీడియా ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారని, గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులని రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉండి గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు కేసీఆర్ చేసింది ఏమీ లేదన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో ఏ ఒక్క పరిశ్రమ నెలకొల్పలేదని, కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం ఏ ఒక్క గ్రామంలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో మాజీ మంత్రి గీతారెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిల సహకారంతో గజ్వేల్ అభివృద్ధి జరిగిందని ఆమె పేర్కొన్నారు.

మాజీ మంత్రి గీతారెడ్డి సహకారంతో గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్, కర్కపట్ల ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయడం జరిగిందని, కొడకండ్ల వద్ద 400 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను ప్రజలు గమనిస్తున్నారని కేవలం అధికారం కోసం తప్ప ప్రజలపై ప్రేమలు కాదని అందుకే గజ్వేల్ నియోజకవర్గం ప్రజలు బీఆర్ఎస్ నేతలను తిరస్కరించారని ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో నిలవాలి

- డి ఐ ఈ ఓ సూర్య ప్రకాష్

నవ తెలంగాణ - సిద్దిపేట

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో నిలవాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి సూర్యప్రకాష్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన సౌకర్యాలు, అభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని, వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చేరాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. విశాలమైన తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆట స్థలం ఉన్నట్లు చెప్పారు. గత సంవత్సరం చాలామంది విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఐదు జనరల్, ఐదు ఒకేషనల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు వెంటనే ప్రవేశాలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు స్కాలర్షిప్‌ను ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిహెచ్ కనక చంద్రం, వి. అశోక్, నంట శ్రీనివాస్ రెడ్డి, పంజా గంగాధర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

